ప్రజాశక్తి
బుధవారం 17 ఏప్రిల్ 2024
8 పేజీలు

కర్నూలు
నంద్యాల

సామాన్యులకు భద్రత కరువు

- జగన్‌రెడ్డి తగిన మూల్యం చెల్లించక తప్పదు
- ఎమ్మిగనూరు పసుపు మాయం
- బాలకృష్ణ రోడ్ షో విజయవంతం

ఎమ్మిగనూరులో మాట్లాడుతున్న బాలకృష్ణ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక సామాన్యులకు భద్రత లేకుండా పోయిందని, రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి తగిన మూల్యం చెల్లించక తప్పదని టిడిపి నాయకులు, సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హెచ్చరించారు. 'స్వర్ణాంధ్ర సాధికార యాత్ర' మంగళవారం రెండోరోజూ సాగింది. మండలంలోని ఎర్రకోట, పట్టణంలోని శివ సర్కిల్, సోమప్ప సర్కిల్, కూరగాయల మార్కెట్ సర్కిల్, ముగతి సర్కిల్ మీదుగా యాత్ర సాగింది. శివ సర్కిల్‌లో టిడిపి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర రెడ్డి, కర్నూలు ఎంపీ అభ్యర్థి పంచలింగాల నాగరాజు, టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మాచాని సోమనాథ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టిడిపిని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ప్రస్తుతం రాష్ట్రం క్లిష్ట పరిస్థితిలో ఉందని, రానున్న ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి అభివృద్ధికి,

వార్త 3లో

మండే ఎండ...

- 43 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రత
- వేసవి తాపానికి అల్లాడుతున్న ప్రజలు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

జిల్లాలో భానుడు భగభగలాడుతున్నాడు. జిల్లాలో మంగళవారం అత్యధికంగా 43 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. ఏప్రిల్ నెల ఆరంభానికి వేసవి తాపానికి ప్రజలు అల్లాడుతున్నారు. ఎండను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు...

ఫిబ్రవరి రెండో వారం నుంచి భగభగలాడుతున్న సూర్యుడు ఏప్రిల్ ఆరంభం నాటికి తన ప్రతాపాన్ని పెంచేశాడు. గతవారం రోజుల నుంచి ఎండ తీవ్రరూపం దాల్చింది. పగటి పూట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. కర్నూలు జిల్లాలో గతేడాది ఇదే సమయానికి పగటి పూట అత్యధికంగా 40 డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు కాగా ఈఏడాది 43 డిగ్రీలకు చేరుకుంది. నంద్యాల నగరంలో మంగళవారం అత్యధికంగా 43 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. ఆదోని, ఎమ్మిగనూరు, కోడుమూరు, పత్తికొండలో 41 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. ఆళ్లగడ్డలో అత్యధికంగా 43 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. నంద్యాల, పాణ్యం, బనగానపల్లె, ఆత్మకూరులో 42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. నందికొట్కూరులో 41 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యధిక ఉష్ణోగ్రత వల్ల ఎండ సెగ తీవ్రస్థాయిలో కనిపించింది. ఎండ ధాటికి తట్టుకోలేక నగరంలో మధ్యాహ్నం పూట రోడ్ల మీద జనసంచారం పలుచబడింది. మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ రోడ్ల మీద జనం చాలా తక్కువగా కనిపించారు. అత్యవసర పనుల విషయంలో మినహాయించి మిగతా సందర్భాల్లో రోడ్ల మీదకు వచ్చేందుకు జనం జంకే పరిస్థితి ఏర్పడింది. కర్నూలు నగరంలోని రాజ్‌విహార్ కూడలి, కలెక్టరేట్, బళ్లారి చౌరస్తా, కొత్తబస్టాండ్ ప్రాంతం, కొండారెడ్డి బురుజు ప్రాంతాలు మధ్యాహ్నం పూట నిర్మానుష్యంగా కనిపించాయి. అవసరమై రోడ్ల మీద తిరిగేవారు ఎక్కువగా చెట్ల నీడను ఆశ్రయిస్తూ కనిపిస్తున్నారు.

ఎక్కువ ప్రమాదం ఎవరికంటే..

ఎండ సమయంలో బయట ఎక్కువగా తిరగడం వల్ల పిల్లల్లో ఎక్కువగా వడదెబ్బ తగిలే అవకాశం ఉందని వైద్యులు అంటున్నారు. చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు, క్రీడాకారులు, బాలింతలపై ఎండ ప్రభావం ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. దీర్ఘకాలిక వ్యాధులు,

వార్త 3లో

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

- నంద్యాల కలెక్టర్ శ్రీనివాసులు, ఎస్పీ రఘువీర్ రెడ్డి
- బ్రాహ్మణకొట్కూరు, ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్ల తనిఖీ

ప్రజాశక్తి - పగిడ్యాల

సార్వత్రిక ఎన్నికలు సమీపించడంతో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని నంద్యాల జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు, జిల్లా ఎస్పి రఘువీర్ రెడ్డిలు హెచ్చరించారు. మంగళవారం పగిడ్యాల మండలం ముచ్చుమర్రి గ్రామంలో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎస్పి పాల్గొని ఎన్నికల్లో ప్రజల భద్రతకు భరోసా కల్పించారు. అనంతరం నందికొట్కూరు రూరల్ పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు, ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్లను కలెక్టర్, ఎస్పిలు ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్లో వివిధ రకాల కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. రోడ్డు ప్రమాదాల గురించి స్టేషన్ల పరిధిలో తీసుకున్న చర్యలపై ఎస్పి సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు. పోలీస్ స్టేషన్లో నమోదయిన కేసులపై వృత్తి నైపుణ్యత, సాంకేతిక పరిజ్ఞానంతో త్వరగా విచారణ పూర్తి చేయాలన్నారు. నిర్దేశించిన కాలవ్యవధిలో కోర్టులో చార్జిషీట్ ఫైల్ చేయాలన్నారు. నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. భూ తగదాలు, పాత గొడవలు, నాటు సారా అమ్ముతున్న అనుమానితులపై బైండోవర్ కేసులు పెట్టాలన్నారు. ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని సూచించారు. ఎన్నికల సమీపిస్తుండడంతో గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. రౌడీ షీటర్ల కదలికపై, వారి కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఆత్మకూర్ డీఎస్పీ శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచి ఇన్స్పెక్టర్ రవీంద్ర, నందికొట్కూరు సిఐలు విజయభాస్కర్, ప్రకాష్ కుమార్, ముచ్చుమర్రి ఎస్ఐ జయశేఖర్, బ్రాహ్మణ కొట్కూర్ ఎస్ఐ నాగార్జున పాల్గొన్నారు.

ముచ్చుమర్రిలో పోలీస్ కవాతు నిర్వహిస్తున్న ఎస్పీ రఘువీర్‌రెడ్డి

బిజెపి విధానాలతో ఇబ్బందులు

- బిజెపి, టిడిపి, జనసేన, వైసిపిని ఓడించండి - సిపిఎం అభ్యర్థిని గెలిపించండి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. బిజెపిని, బిజెపికి మద్దతు తెలిపే టిడిపి, జనసేన, వైసిపిలను ఓడించాలని కోరారు. కార్మిక, ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం అభ్యర్థి గెలిపించాలని పిలుపునిచ్చారు. మంగళవారం కర్నూలు నగరంలోని ఎపి వేర్‌హౌస్‌లో హమాలీ యూనియన్ సమావేశం నిర్వహించారు. యూనియన్ అధ్యక్షులు ఈ.విజయుడు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి, సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.నరసింహులు, యూనియన్ కార్యదర్శి ఎం.జయన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల రైతులు, కార్మికులు, సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై భారాలు వేసిందని విమర్శించారు. కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా కుదించి కార్మికులను యజమానులకు బానిసలు చేసే కుట్ర చేస్తోందని మండిపడ్డారు. మరోవైపు అదాని, అంబాని వంటి కార్పొరేట్లకు రూ.లక్షల కోట్ల రాయితీలు ఇచ్చి, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. రైతులు పండించిన పంటకు కనీస మద్దతు కల్పించడం లేదని తెలిపారు. రైతుల ఆత్మహత్యల నివారణ, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, నిత్యావసర వస్తువుల ధరల తగ్గింపు వంటి హామీలను అమలు చేయలేదని విమర్శించారు. ప్రజల మధ్య మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టి బిజెపి రాజకీయ స్వార్థానికి బలి చేస్తోందని తెలిపారు. 75 ఏళ్లుగా ప్రజల త్యాగాలతో నిర్మించుకున్న ప్రభుత్వ బ్యాంకులు, రైళ్లు, ఇన్స్యూరెన్స్ సంస్థలు, విద్యుత్తు, బొగ్గు, చమురు, విశాఖ ఉక్కు వంటి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తోందని విమర్శించారు. సిబిఐ, ఈడి, ఇన్‌కమ్ టాక్స్, ఎన్ఐఎ వంటి సంస్థలను ప్రయోగించి రాజకీయ ప్రత్యర్థులను వేధిస్తోందని మండిపడ్డారు. పార్లమెంటులో

వార్త 3లో

మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

కొత్తకోటలో బీవై రామయ్య,డాక్టర్ సతీష్ ప్రచారం

ప్రజాశక్తి- సి బెళగల్

సిబెళగల్ మండలం కొత్తకోటలో కోడుమూరు వైసిపి అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి ఆదిమూలపు సతీష్, కర్నూలు ఎంపీ అభ్యర్థి బివై. రామయ్య లు జిల్లా వైసీపీ అధ్యక్షులు సత్యనారాయణమ్మ సమక్షంలో మంగళవారం పర్యటన చేశారు. వారు వస్తున్నారని తెలిసి మండలంలోని నాయకులు కొత్తకోట ప్రకాష్ రెడ్డి, సి గోవిందా రెడ్డీ, మాజీ ఎమ్మెల్యే మణిగాంధీ, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎస్ఎం బాషా, జగదీశ్ రెడ్డి, నాగేశ్వరెడ్డి, సిబి తులసి రెడ్డి, కొత్తకోట సర్పంచి శ్రీను వారికీ స్వాగతం పలికారు. గ్రామంలో ఇంటింటా ప్రచారం చేపట్టి ప్రజలకు వైసిపి అభిమానం ఉందని, కొందరు పార్టీలో గందరగోళం సృష్టిస్తారని తగదని కొత్తకోట ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఇదే నియోజకవర్గంలో రోడ్లు, ఇతర అభివృద్ధి చేశామని వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

క్రిష్ణగిరి మండలంలో టిడిపి విస్తృత ప్రచారం

ప్రజాశక్తి- క్రిష్ణగిరి

క్రిష్ణగిరి మండలంలోని జి.మల్లాపురం గ్రామంలో భవిష్యత్తు గ్యారెంటీలో కార్యక్రమంలో భాగంగా క్రిష్ణగిరి మండలం టిడిపి అధ్యక్షుడు కటారు కొండ మద్రి రాములు, టిడిపి మండల కార్యదర్శి యు గురుస్వామి, తెలుగు యువత అధ్యక్షుడు రఫీ సాహెబ్ మంగళవారం మల్లాపురం గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ.. బాబు షూరిటి కార్యక్రమాన్ని చేపట్టారు. వారు ఇంటింటికి తిరుగుతూ టిడిపి మేనిఫెస్టోను వివరించారు.

మోడల్ స్కూల్ కు రూ.20వేల ఆట వస్తువులు విరాళం

ప్రజాశక్తి సి బెళగల్

మండలంలోని మోడల్ స్కూల్‌కు రూ.20 వేల విలువైన ఆట వస్తువులను కెనరా బ్యాంకు అధికారులు మంగళవారం విరాళంగా ఇచ్చారు. ప్రిన్సిపల్ వంశీమోహన్ సమక్షంలో ఆర్ఎం సుశాంత్ కుమార్, స్థానిక మేనేజర్ శ్రీనివాస్ నాయక్ విరాళం అందచేసి ఆటల వస్తువులను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని, విద్యలో కూడా రాణించాలని అధికారులు విద్యార్థులతో అన్నారు.

వైసిపిలో చేరిన గువ్వలకుంట్ల గ్రామ యువకులు

ప్రజాశక్తి-వెల్దుర్తి

వెల్దుర్తి మండల పరిధిలోని బోగోలు మజర గ్రామపంచాయతీ అయిన గువ్వలకుంట్ల గ్రామానికి చెందిన యువకులు పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి తనయుడు కె. రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వైసిపి కార్యాలయంలో పార్టీలో చేరారు. రామ్మోహన్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈశ్వరయ్య మద్దిలేటి, అయ్య స్వామి, పెద్ద అయ్యన్న, గోపాలు, వెంకట్రాముడు, బలరాం, అశోక్, , గువ్వలకుంట్ల పాల్గొన్నారు.

ప్రజాశక్తి విలేకరి సత్యనారాయణకు మాతృవియోగం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు హాస్పిటల్ ప్రజాశక్తి విలేకరి నీలం సత్యనారాయణకు మంగళవారం మాతృవియోగం సంభవించింది. కల్లూరు మండలం బొల్లవరం గ్రామానికి చెందిన సత్యనారాయణ తల్లి నీలం నాగమ్మ(73) గత కొంతకాలంగా జీర్ణ వ్యవస్థ సంబంధ వ్యాధి సమస్యతో బాధపడుతూ ఉన్నారు. వారం రోజుల క్రితం కర్నూలు నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మంగళవారం తుది శ్వాస విడిచారు. ఈ సందర్భంగా ప్రజాశక్తి జనరల్ మేనేజర్ టి నరసింహ ప్రజాశక్తి డివిజన్ ఇన్చార్జి ఎల్లాగౌడు, విలేకరి మునిస్వామి, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నగేష్ పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

సిపిఎం అభ్యర్థిని గెలిపించండి

పజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే, సిపిఎం అభ్యర్థి గౌస్ దేశాయ్‌కి ,మీ అమూల్యమైన, ఓటు వేసి, వేయించి గెలిపించాలని సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు కోరారు. సిపిఎం మాజీ కార్పొరేటర్ చలపతి, జిల్లా కమిటీ సభ్యుడు సి.గురుశేఖర్,మోటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు రియాజ్, వలి, రజక వృత్తిదారుల సంఘం న్యూ సిటీ అధ్యక్షుడు రాముడు, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 34 వార్డు బళ్లారి చౌరస్తా సంపత్‌నగర్‌లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో వారు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజల పైన ఎటువంటి భారాలు వేసినా మరుక్షణం స్పందించి, ధరలు తగ్గేదాకా, అది కలెక్టరేట్, ఎమ్మార్వో ఆఫీస్ ఆ ,లేదా మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాల దగ్గర పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు చేసి ప్రజల పక్షాన నిలబడే, పార్టీ ఏదైనా ఉందంటే అది సిపిఎం అని వారు కొనియాడారు. నైతిక విలువలు కలిగి ప్రజా శ్రేయస్సుకోరి పోరాడే సిపిఎం అభ్యర్థి డి గౌస్ దేశాయ్ సుత్తి, కొడవలి ,నక్షత్రం గుర్తుపై మీ అమూల్యమైన, పవిత్రమైన ఓటు వేసి, వేయించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మతోన్మాద బిజెపి ఆంధ్ర రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందన్నారు. ప్రత్యేక హోదా ,విభజన హామీలు, రాయలసీమకు ప్యాకేజీ, కడప ఉక్కు ఫ్యాక్టరీలకు పంగనామాలు పెట్టిందన్నారు. ఆంధ్ర ప్రజల ఆత్మగౌరవాన్ని తుంగలో తొక్కిన బిజెపికి వైసిపి ,టిడిపి సిగ్గు లేకుండా, బిజెపి ,నరేంద్ర మోడీ పాదాల దగ్గర ,ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టాయన్నారు. నీచ, నికష్ట ,వైసిపి టిడిపి, బిజెపి లకు రాజకీయంగా సమాధి కట్టాలని ప్రజలకు సూచించారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని, ప్రజల పైన ,నిత్యవసర వస్తువుల ధరలతో పాటు, పెట్రోల్ ,డీజిల్, వంట గ్యాస్ ధరలు పెంచి ,పేద మధ్యతరగతి, ప్రజల నడ్డి విరగ్గొడుతున్నారన్నారు.



మాట్లాడుతున్న గౌస్ దేశాయ్

కరపత్రాలను పంపిణీ చేస్తున్న గురుశేఖర్, చలపతి, తదితరులు

రోజూ తాగేందుకు మంచినీళ్లు కావాలంటే సిపిఎంకు ఓటేయండి

కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని పాణ్యం నియోజకవర్గంలో ఉన్న కల్లూరు కాలనీలలో ఉన్న ప్రజలకు రోజు తాగేందుకు మంచినీళ్లు కావాలంటే సిపిఎం అభ్యర్థి డి.గౌస్ దేశాయ్‌ని గెలిపించాలని సిపిఎం పార్టీ నగర కార్యదర్శి టి .రాముడు కార్మికులకు విజ్ఞప్తి చేశారు. మార్కెట్ యార్డ్ లారీ హమాలి కార్మికుల సమావేశం ఎం.వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి పాణ్యం నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న డి.గౌస్ దేశాయ్ సిపిఎం నగర కార్యదర్శి టి .రాముడు. ఎం రాజశేఖర్ హాజరయ్యారు. కర్నూలు కార్పొరేషన్ లో కల్లూరు కాలనీలు విలీనమై 25 సంవత్సరాలు కావస్తున్నా కాలనీల ప్రజలకు రోజూతాగేందుకు నీరు ఇవ్వలేని దుస్థితి ఉందని అన్నారు. 2004 సంవత్సరంలో సిపిఎం ఎమ్మెల్యేగా గెలిచిన ఎంఏ. గఫూర్ ఈ కాలనీలో ప్రజలకు తాగునీరు అందించాలని చేసిన ప్రయత్నం ఫలితంగా అనేక కాలనీలలో ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మించి పైప్ లైన్లు వేసి ఫిల్టర్ వాటర్ అందించేందుకు ప్రయత్నం చేశారన్నారు. ఆ తర్వాత గెలిచిన ఎమ్మెల్యేలు ప్రజల తాగునీటి సమస్యను ఏమాత్రం పట్టించుకోకపోవడం వల్ల ఈరోజు కల్లూరు కాలనీలలో రెండు రోజులకు ఒకసారి తాగునీరు వచ్చే పరిస్థితి ఉందన్నారు. ప్రజల గురించి ఆలోచించే సిపిఎంను 2024 ఎన్నికల్లో గెలిపించడం ద్వారా తాగునీటి సమస్యతోపాటు ప్రజల సొంతింటి కల నెరవేర్చే అవకాశం ఉందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి చెందే అవకాశం ఉందని ప్రజలు ఆలోచించి ఓట్లు వేసి వేయించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి. రామకృష్ణ, దస్తగిరి, నాగన్న పాల్గొన్నారు.

కిమ్స్‌లో తొలిసారి స్కోరింగ్ బెలూన్ యాంజియోప్లాస్టీ

డయాలసిస్ రోగికి గుండె రక్తనాళాల్లో కాల్షియం పూడిక

పిటిసిఎకు అంగీకరించని ఆస్పత్రులు-అత్యాధునిక చికిత్సతతో సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

వారానికి మూడుసార్లు డయాలసిస్ చేయించుకుంటూ, దీర్ఘకాల కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న 68 ఏళ్ల వ్యక్తికి గుండెల్లో సమస్య తలెత్తింది. ఈ కేసులో రిస్కు ఎక్కువ ఉండటంతో యాంజియోప్లాస్టీ చేసేందుకు కొందరు వైద్యులు అంగీకరించలేదు. అత్యాధునిక పరికరాలతో పాటు అత్యంత నైపుణ్యం ఉన్న వైద్యులు ఉండటంతో కర్నూలు కిమ్స్ ఆస్పత్రిలో ఈ రోగికి విజయవంతంగా స్కోరింగ్ బెలూన్ యాంజియోప్లాస్టీ అనే చికిత్స చేసి, స్టెంట్లు వేసి నయం చేశారు. ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ నాగేంద్ర ప్రసాద్ తోట తెలిపారు. ఆయన మాటల్లో...కర్నూలు జిల్లాలోని కొండాపురంకు చెందిన రిటైర్డ్ ఉద్యోగి, 68 ఏళ్ల వయసున్న ఓంకారం సత్యనారాయణ రాజు దీర్ఘకాల కిడ్నీ వ్యాధి (సీకేడీ)తో బాధపడుతున్నారు. ఆయన వారానికి మూడుసార్లు డయాలసిస్ చేయించుకోవాల్సి వస్తోంది. ఆయన గుండె కండరాలకు తగినంతగా ఆక్సిజన్‌తో కూడిన రక్త సరఫరా అందకపోవడంతో పాటు విపరీతంగా ఆయాసం వస్తోంది. 2డి ఎకో చేస్తే గుండె నుంచి రక్తసరఫరా తగ్గిందని తేలింది. దాంతో యాంజియోగ్రామ్ చేసి చూస్తే ఎడమ వైపు గుండె రక్తనాళాల్లో కాల్షియం పేరుకుపోయి, రెండు బ్లాక్‌లు ఏర్పడ్డాయి. ఈ కేసులో మూత్రపిండాల వైఫల్యం వల్ల రిస్క్ ఎక్కువ ఉంటుందని వేరే ఆస్పత్రులలో పెర్క్యుటేనియస్ ట్రాన్స్‌లుమినల్ కరోనరీ యాంజియోప్లాస్టీ (పీటీసీఏ) చేయడానికి అంగీకరించలేదు. దాంతో ఆయన కర్నూలు కిమ్స్ ఆస్పత్రికి వచ్చారు. ఇక్కడకు రాగానే తొలుత డయాలసిస్ చేసి, తర్వాత స్కోరింగ్ బెలూన్ అనే ఒక రకం ప్రత్యేకమైన బెలూన్‌తో ఆయనకు పిటిసిఎ చేశాం. ఈ బెలూన్ ఎడమ వైపు గుండె రక్తనాళాల్లో పేరుకున్న కాల్షియంను పూర్తిగా పగలగొట్టింది. దాంతో రెండు డ్రగ్ ఎల్యూటింగ్ స్టెంట్లు విజయవంతంగా వేశాం. తద్వారా ఆయన గుండె కండరాలకు రక్తసరఫరా పూర్తిగా పునరుద్ధరించగలిగాం. ఎలాంటి ఇబ్బందులు లేకపోవడంతో మరో రెండు డయాలసిస్ సెషన్లు అయిన తర్వాత రోగిని డిశ్చార్జి చేశాం.

స్కోరింగ్ బెలూన్ యాంజియోప్లాస్టీ అంటే ఏమిటి ?

స్కోరింగ్ బెలూన్లలో ప్రత్యేకంగా కాల్షియంను తొలగించడానికి కత్తిరించే టోమ్‌లు లేదా వైర్లు ఉంటాయి. వీటిని ప్రత్యేకంగా కాల్షియం పేరుకున్నప్పుడు లేదా ఫైబ్రోటిక్ లీజన్స్ ఉన్నప్పుడు ఉపయోగించేందుకే రూపొందించారు. ఇవి వాడటం వల్ల పేరుకున్న కాల్షియం పూర్తిగా పగిలిపోయి, అక్కడ స్టెంట్ వేయడం వీలవుతుంది. రోటాబ్లేషన్, ఆర్థెరెక్టమీ లాంటి ప్రొసీజర్ల కంటే ఇది బాగా సులభం, చవకైనది కూడా. అయితే కాల్షియం కొద్దిపాటి నుంచి ఒక మాదిరిగా పేరుకున్నప్పుడు మాత్రమే దీన్ని ఉపయోగించగలం. అది బాగా మందంగా పేరుకుపోతే రోటాబ్లేషన్ లాంటివి చేయాల్సి ఉంటుంది.

ప్రశాంత ఓటింగు కోసం పోలీసుల కవాతు

పజాశక్తి-తుగ్గలి

మండల కేంద్రమైన తుగ్గలి,రామకొండ, రాంపల్లి,పెండేకలారేస్, ఎద్దులదొడ్డి తదితర గ్రామాలలో మంగళవారం సాయంత్రం రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల భాగంగా శాంతి భద్రతల పరిరక్షణకు తుగ్గలి ఎస్ఐ మల్లికార్జున ఆధ్వర్యంలో రూట్ మార్చ్ నిర్వహించారు. ఎస్ఐ మల్లికార్జున మాట్లాడుతూ కేంద్ర దళం, ఎస్ఎస్ బి దళాల ఆధ్వర్యంలో రూట్ మార్చని నిర్వహించామన్నారు. ప్రజల ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతల నెలకొల్పడం కోసం రూట్ మార్చ్ ను చేశామన్నారు. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఇప్పటికే తుగ్గలి మండలం పరిధిలోని వివిధ గ్రామాలలో రూటు మార్చు చేశామన్నారు. శాంతి భద్రతల విషయంలో పూర్తి స్వేచ్ఛను కల్పిస్తామన్నారు. ఆ సాంఘిక కార్యకారపాలను సృష్టిస్తే వారిపై తగలు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కేంద్ర దళాలు పాల్గొన్నారు.

గూడూరు : గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని మునగాల, మళ్లాపురం గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసుల కవాతు నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో పోలీసులు కవాతు నిర్వహించామని గూడూరు ఎస్ఐ హనుమంతయ్య తెలిపారు. ఎన్నికలలో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా దానికి పోలీసుల సహకారం ఎల్లవేళలా ఉంటుందని ఎస్ఐ తెలిపారు.

తుగ్గలిలో కవాతు నిర్వహిస్తున్న పోలీసు బలగాలు

సామాన్యులకు భద్రత కరువు

మొదటి పేజీ తరువాయి...

సంక్షేమానికి అండగా నిలవాలని తెలిపారు. మద్యపానాన్ని అమలు చేస్తానని చెప్పి జగన్‌రెడ్డి మాట తప్పారని విమర్శించారు. టిడిపి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ.జయ నాగేశ్వర రెడ్డి, కర్నూలు ఎంపీ అభ్యర్థి పంచలింగాల నాగరాజును అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీ సంజీవ్ కుమార్ పాల్గొన్నారు.

టిడిపిలోకి ఎర్రకోట కుటుంబం

వైసిపి ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి సోదరుడి కుటుంబానికి చెందిన కడిమిట్ల బాల్ రెడ్డి, విరుపాక్షి రెడ్డి, కేశవరెడ్డిలు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో బాలకృష్ణ సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి బాలకృష్ణ పార్టీలోకి ఆహ్వానించారు.

మంత్రాలయంలో చిన్నారితో బాలకృష్ణ

గోనెగండ్లలో ప్రజలకు అభివాదం చేస్తున్న బాలకృష్ణ

బాలయ్యకు ఘన స్వాగతం

గోనెగండ్ల : తెలుగు సినీనటుడు, టిడిపి నాయకులు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు గోనెగండ్లలో ఘనస్వాగతం లభించింది. మంగళవారం సాయంత్రం గోనెగండ్ల మండలంలో నిర్వహించిన రోడ్ షోకు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరై భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. మండలంలోని వెముగోడు, హెచ్.కైరవాడి గ్రామాల్లో ప్రజలకు అభివాదం చేస్తూ బాలకృష్ణ వచ్చారు. గోనెగండ్లలోని వైఎస్ఆర్ సర్కిల్‌కు చేరుకోగానే అక్కడ భారీ సంఖ్యలో తన కోసం వేచి చూస్తున్న అభిమానులు, ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలను చూసి ఆనందంతో కారు పైకెక్కి మహిళలు, ప్రజలకు తనదైన శైలిలో అభివాదం చేసి చిరునవ్వులు చిందిస్తూ అలరించారు. అనంతరం స్థానిక టిడిపి నాయకులు, అభిమానులు పెద్ద పెద్ద క్రేన్లతో ఏర్పాటు చేసిన భారీ గజమాలలను చిరునవ్వులు చిందిస్తూ 'కమాన్ కమాన్' అంటూ వాటి మధ్య నిలబడి ఫొటోలకు పోజు ఇచ్చారు. వైఎస్ఆర్ సర్కిల్ ప్రాంగణమంతా బాలకృష్ణ అభిమానులు, టిడిపి కార్యకర్తలు, ప్రజల ఈలలు, కేరింతలతో మారుమోగింది. అనంతరం బాలకృష్ణ యాత్ర ఎమ్మిగనూరు వైపు సాగింది.

మంత్రాలయం : స్వర్ణాంధ్ర సాధికార యాత్ర చేపట్టిన నందమూరి బాలకృష్ణ అభిమానులను నిరాశ పరిచారు. మండలంలోని చిలుకలడోన, కలుదేవకుంట, చెట్నిహల్లి, రచ్చుమర్రి గ్రామాల ప్రజలు ఆయనను చూసేందుకు వేచి ఉన్నారు. చిలుకలడోన గ్రామం వద్ద ఆయన కోసం వేచి ఉన్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డి, టిడిపి నాయకులను, అభిమానులను పట్టించుకోకుండా కారులో నుంచే చేయి ఊపుతూ మంత్రాలయం మీదుగా మాధవరం చేరుకున్నారు. అక్కడ ఆయనను గజమాలతో సన్మానించారు. ఓ చిన్నారి వీరాభిమాని అని తెలుసుకొని పక్కన నిలబెట్టుకుని అభినందించారు. ఎమ్మెల్యే అభ్యర్థి తన మద్దతుదారులతో శాలువా, పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో వేచి ఉన్న వారికి కనీసం కరచాలనం చేయకుండా బయల్దేరారు. మంత్రాలయంలోని రాఘవేంద్ర సర్కిల్‌లో వందల సంఖ్యలో ఆయన కోసం ఎదురు చూస్తున్న వారికి నిరాశే ఎదురైంది. ఎమ్మెల్యే అభ్యర్థిని బాలకృష్ణ పరిచయం చేసి గెలిపించాలని కోరి ఉంటే బాగుండేదని అభిప్రాయం వ్యక్తం చేశారు.

మహారాజశ్రీ ఆళ్లగడ్డ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No. 38/2024 In O. S. No.4/2024

ఆవుల లక్ష్మీదేవి. ...పిటిషనర్

V/S

యామా పవనీశ్వర రెడ్డి @ వెంకట పవనీశ్వర రెడ్డి.
...రెస్పాండెంట్

To,
యామా పవనీశ్వర రెడ్డి @ వెంకట పవనీశ్వర రెడ్డి,
S/o.వెంకట నారాయణ రెడ్డి,
R/o.చిన్న బోధనం గ్రామం,
చాగలమర్రి మండలం,
నంద్యాల జిల్లా.

నోటీసు

పై నెంబరు కేసులో రెస్పాండెంట్ అయిన నీవు నోటీసు తీసుకోకుండా ఉన్నందున నీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా 23-04-2024 వ తేదీన వేసి ఉన్నారు. నీవు ఆ తేదీన స్వయంగా కానీ న్యాయవాది గారి ద్వారా గాని పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరై ఆ ఆక్షేపణలున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల నీ పరోక్షమందు తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా :23-04-2024

ఇట్లు
బి. శివప్రసాదరావు,
పిటిషనర్ తరపున న్యాయవాది,
ఆళ్లగడ్డ.

మహారాజశ్రీ ఆళ్లగడ్డ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No.4/2024

ఆవుల లక్ష్మీదేవి. ...వాది

V/S

యామా పవనీశ్వర రెడ్డి @ వెంకట పవనీశ్వర రెడ్డి
...ప్రతివాది

To,
యామా పవనీశ్వర రెడ్డి @ వెంకట పవనీశ్వర రెడ్డి,
S/o.వెంకట నారాయణ రెడ్డి,
R/o.చిన్న బోధనం గ్రామం,
చాగలమర్రి మండలం,
నంద్యాల జిల్లా.

దావా సమను

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన నీవు సమను తీసుకోకుండా ఉన్నందున నీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా 23-04-2024 వ తేదీన వేసి ఉన్నారు. నీవు ఆ తేదీన స్వయంగా కానీ న్యాయవాది గారి ద్వారా గాని పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరై ఆ ఆక్షేపణలున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల నీ పరోక్షమందు తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా :23-04-2024

ఇట్లు
బి.శివప్రసాదరావు,
వాది తరపున న్యాయవాది,
ఆళ్లగడ్డ.

మండే ఎండ...

మొదటి పేజీ తరువాయి...

స్థూలకాయం ఉన్న వారు, మద్యం ఎక్కువగా తీసుకునే వారు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

జాగ్రత్తలు తప్పవంటున్న నిపుణులు

ప్రజలు బయట తిరిగే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు, వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వడదెబ్బ వంటివి తగలకుండా నీటిని ఎక్కువగా తీసుకుంటూ సాధ్యమైనంత వరకూ నీడలో ఉండాలని సూచిస్తున్నారు. వడదెబ్బ తగిలిన తర్వాత మళ్లీ ఎండలోకి వెళ్లకూడదని, చల్లని నీడలో విశ్రాంతి తీసుకోవాలని అంటున్నారు. బయట తిరిగే సమయంలో తలకు టోపీ పెట్టుకోవాలని, గొడుగు వాడాలని, రోజుకు ఐదు లీటర్లకు తగ్గకుండా నీరు తాగాలని, సమయానికి ఆహారం తీసుకోవాలని, ఉప్పు కలిపిన ద్రవాలు తాగాలని, శరీరంలో నీటి శాతాన్ని పెంచుకునేందుకు పుచ్చకాయ, కొబ్బరి నీళ్లు తాగాలని, వదులైన కాటన్ దుస్తులు ధరించాలని సూచిస్తున్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR I.A.NO. 846 OF 2021 IN O.S. NO. 414 OF 2021

Between:
P.Uma maheshwar Rao & others ...Petitioners/Plaintiffs
AND
Sheri Andalu & others ...Respondents/Defendants

To
Sri. Gani Venkata Krishna S/o. Ranga Swamy, R/o. H.No.1-101, BC Colony, Chandukuru Village, Nandyala Mandal, Karnool District – 518 571.

NOTICE

That the above named plaintiffs filed the above suit for Cancellation of Registered Sale Deeds bearing Document Nos.2513 of 2020 and 2515 of 2020 dated 11-03-2020 against you and others and the above suit is pending before the Hon'ble Junior Civil Judge, Ranga Reddy District At: Hayathnagar and the above suit is posted on 03-05-2024 for your appearance failed the Court will take appropriate proceedings against you by said set ex-parte.

SUIT SCHEDULE "A" PROPERTY

All that the land bearing Plot No.126 Part, admeasuring 244 Sq.Yds., or 204.00 Sq.Mtrs, in Sy.No.131, Ward No.5, Block No.2, Near Bank Colony, situated at Sahebnagar Kalan Village, Hayathnagar, Revenue & Mandal, R.R.District, T.S and bounded by: North : Plot No.125, South : 30' wide Road & Plot No.126 Part, East : 25' wide Road & Plot No.126 Part West : Plot No.105

SUIT SCHEDULE "B" PROPERTY

All that the land bearing Plot No.126 towards South East Part, admeasuring 23 Sq.Yds., or 19.23 Sq.Mtrs, in Sy.No.131, Ward No.5, Block No.2, Near Bank Colony, situated at Sahebnagar Kalan Village, Hayathnagar, Revenue & Mandal, R.R.District, T.S and bounded by: North : Plot No.126 Part, South : 30' wide Road, East : 25' wide Road, West : Plot No.126 Part,

(BY ORDER OF THE COURT)

D.NAGESHWARI
ADVOCATE
H.No.5-5-934/1, Agamaiah Nagar Colony, Chintalkunta, L.B.Nagar, R.R.District-500074. Cell: 98496 64378

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR I.A.NO. 847 OF 2021 IN O.S. NO. 414 OF 2021

Between:
P.Uma maheshwar Rao & others ...Petitioners/Plaintiffs
AND
Sheri Andalu & others ..Respondents/Defendants

To
Sri. Gani Venkata Krishna S/o. Ranga Swamy, R/o. H.No.1-101, BC Colony, Chandukuru Village, Nandyala Mandal, Karnool District – 518 571.

NOTICE

That the above named plaintiffs filed the above suit for Cancellation of Registered Sale Deeds bearing Document Nos.2513 of 2020 and 2515 of 2020 dated 11-03-2020 against you and others and the above suit is pending before the Hon'ble Junior Civil Judge, Ranga Reddy District At: Hayathnagar and the above suit is posted on 03-05-2024 for your appearance failed the Court will take appropriate proceedings against you by said set ex-parte.

SUIT SCHEDULE "A" PROPERTY

All that the land bearing Plot No.126 Part, admeasuring 244 Sq.Yds., or 204.00 Sq.Mtrs, in Sy.No.131, Ward No.5, Block No.2, Near Bank Colony, situated at Sahebnagar Kalan Village, Hayathnagar, Revenue & Mandal, R.R.District, T.S and bounded by: North : Plot No.125, South : 30' wide Road & Plot No.126 Part, East : 25' wide Road & Plot No.126 Part West : Plot No.105

SUIT SCHEDULE "B" PROPERTY

All that the land bearing Plot No.126 towards South East Part, admeasuring 23 Sq.Yds., or 19.23 Sq.Mtrs, in Sy.No.131, Ward No.5, Block No.2, Near Bank Colony, situated at Sahebnagar Kalan Village, Hayathnagar, Revenue & Mandal, R.R.District, T.S and bounded by: North : Plot No.126 Part, South : 30' wide Road, East : 25' wide Road, West : Plot No.126 Part,

(BY ORDER OF THE COURT)

D.NAGESHWARI
ADVOCATE
H.No.5-5-934/1, Agamaiah Nagar Colony, Chintalkunta, L.B.Nagar, R.R.District-500074. Cell: 98496 64378

బిజెపి విధానాలతో ఇబ్బందులు

మొదటి పేజీ తరువాయి...

ప్రజా సమస్యలు చర్చించకుండా ప్రతిపక్షం గొంతునొక్కుతున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపితో టిడిపి, జనసేన, వైసిపిలు జతకడుతున్నాయని చెప్పారు. రాష్ట్రానికి చట్టబద్ధంగా రావాల్సిన ప్రత్యేక హోదా, విభజన హామీలు, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల అభివృద్ధికి ఇవ్వాల్సిన నిధులు, రాజధాని నిర్మాణానికి నిధులు, పార్లమెంటు ఆమోదించిన కేంద్ర విద్య, వైద్య, సంస్థల నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు, కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం, విశాఖ రైల్వే జోన్ వంటి ఏ ఒక్క హామీని అమలు చేయలేదని విమర్శించారు. ప్రజలు మేల్కోవాలని, ప్రజలను మోసం చేస్తున్న బిజెపి, వైసిపి, జనసేన, టిడిపిని ఓడించాలని కోరారు. ఈ పార్టీలను ఓడించడానికి దేశంలో సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, ఇతర పార్టీలను కలుపుకొని 'ఇండియా వేదిక' ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్‌లు పరస్పర అవగాహనతో సీట్లు సర్దుబాటు చేసుకుని అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగా పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గంలో రైతులు, కార్మికులు, కర్షకులు, ప్రజల మద్దతుతో సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థిగా డి.గౌస్ దేశాయ్ పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో కార్మిక వర్గం ముందు పీఠాన నిలిచి కార్మిక నాయకుడు విజయం కోసం కృషి చేయాలని కోరారు. సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుకు ఓటు వేసి, వేయించి డి.గౌస్ దేశాయ్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వేర్‌హౌస్ హమాలీ యూనియన్ నాయకులు ఎమ్.మల్లికార్జున, చెన్నయ్య, ఏసు, రాజు, నాగరాజు, శేఖర్, మద్దిలేటి, ఓబులేసు పాల్గొన్నారు.

బిజెపికి రమేష్ యాదవ్ రాజీనామా

ప్రజాశక్తి - ఆదోని

బిజెపి జిల్లా బిజెపి ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేసినట్లు ఆదోనికి చెందిన రమేష్ యాదవ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడారు. అమరావతిలోని కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ పెద్దలను కలిశానని తెలిపారు. ఆదోనిలో ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి తనను నిర్లక్ష్యం చేయడంతో నిరాశ చెంది బిజెపికి వీడ్కోలు పలికామన్నారు. రానున్న ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరామన్నారు. అవకాశం ఇస్తే ఆదోని అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తానన్నారు. ఆదోని నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అండ తనకు ఉందన్నారు. యాదవ సంఘం నాయకునిగా, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా సేవలు అందించానని తెలిపారు. కరోనా సమయంలో పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించానని చెప్పారు.

రోగులకు ఉచిత వైద్యం అందించి దగ్గరయ్యానని తెలిపారు. తాను చేసిన సేవలను ప్రజలు గుర్తుపెట్టుకున్నారన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం కల్పిస్తే విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే సమక్షంలో వైసీపీలో చేరుతున్న టిడిపి నాయకులు

50 కుటుంబాలు వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - బనగానపల్లె

నియోజకవర్గంలోని కోయిలకుంట్ల పట్టణం ఇందిరమ్మ కాలనీకి చెందిన 50 కుటుంబాలు టిడిపిని వీడి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైసీపీలో మంగళవారం చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే వైసీపీ కండువాలు కలిపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి పేదవానికి పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించినట్లు తెలిపారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచ బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి కోయిలకుంట్ల మండల కన్వీనర్ బీవీ నాగార్జున రెడ్డి, పట్టణ ఉపసర్పంచ్ జిసిఆర్ సూర్యనారాయణ రెడ్డి, పట్టణ మాజీ సర్పంచ్ వాసగిరి కృష్ణమూర్తి, రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్రనాథ్ రెడ్డి, మండల బూత్ కమిటీ కన్వీనర్ లాయర్ మధుసూదన్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల సిబ్బంది శిక్షణ తరగతులను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి - ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెండ్రోజులపాటు జరిగిన పిఒలు ఏపీవోలు శిక్షణా తరగతులను మంగళవారం జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు పరిశీలించారు. రాబోవు ఎన్నికల నేపథ్యంలో శిక్షణ పొందుతున్న వారికి ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో చేపట్టవలసిన కార్యక్రమాలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో శ్రీశైలం ఎన్నికల అధికారిని సుధారాణి, 5 మండలాల తహశీల్దారులు పాల్గొన్నారు.

నేడు మహానందిలో శ్రీరామ నవమి వేడుకలు

ప్రజాశక్తి - మహానంది : మహానంది క్షేత్రంలో నేడు శ్రీరామ నవమి వేడుకలను ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. నేడు ఉదయం 10-30 నుండి 12-30 గంటల లోపు అభిజిత్ లగ్నంలో సీతారామకళ్యాణం వైభవంగా నిర్వహించనున్నారు. సాయంత్రం 4-30 గంటలకు మహానంది గ్రామంలో హనుమద్వాహనంపై గ్రామోత్సవం నిర్వహించనున్నారు.

అఖిలప్రియ గెలుపు కోసం విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

టిడిపి అభ్యర్థి అఖిలప్రియ గెలుపు కోసం పార్టీ నాయకులు పట్టణంలో విస్తత ప్రచారం నిర్వహిస్తున్నారు.. అందులో భాగంగా కేంద్ర కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్, ఆళ్లగడ్డ తాలూకా నాయకులు సిపి శ్రీనివాసరెడ్డి అలియాస్ వాసు మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి సత్రం వీధి (సిపి తిమ్మారెడ్డి వీధి)లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు వివరించి మే 13న జరిగే ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి అఖిలప్రియకు ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గూండా మణి, నక్కలదిన్నె శ్రీనివాసరెడ్డి, రామాచారి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీ ప్రసాద్ రెడ్డి ఇంటింటి ప్రచారం : పట్టణంలోని 163 వ పోలింగ్ బూత్ ఎస్వీ నగర్ నందు టిడిపి నాయకులు ఎస్ వి ప్రసాద్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తన మేనకోడలు ఆళ్లగడ్డ టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో భాస్కర్ యాదవ్, రామాచారి తదితరులు పాల్గొన్నారు.

సత్రం వీధిలో ప్రచారం నిర్వహిస్తున్న సిపి శ్రీనివాసరెడ్డి

యునాని వైద్యశాలలో మందుల కొరత

- ఇబ్బందులు పడుతున్న రోగులు
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ యునాని వైద్యశాలలో మందుల కొరత తీవ్రంగా ఉంది. కొన్ని నెలల నుండి వైద్యశాలలో మందులు లేకపోవడంతో రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో అన్ని హంగులతో ఐదు సంవత్సరాల క్రితం యునానీ వైద్యశాల నూతన భవనాన్ని నిర్మించారు. పట్టణంలో ముస్లింలు అధిక సంఖ్యలో ఉండడంతో ప్రభుత్వం ప్రభుత్వ యునాని వైద్యశాలను ఏర్పాటు చేశారు. వైద్యశాలలో వైద్యాధికారి, సిబ్బంది ఉన్నా మందుల కొరత తీవ్రంగా వేధిస్తుంది. యునాని వైద్యశాలలో రెగ్యులర్ డాక్టర్ మెడికల్ లీవ్ పెట్టడంతో బేతంచర్ల యునాని వైద్యశాల డాక్టర్‌ను బనగానపల్లెకు ఇన్చార్జిగా నియమించారు. వైద్యశాలలో కొన్ని నెలల నుండి మందులు లేకపోవడంతో రోగులు వైద్యశాలకు రావడం తిరిగి ఖాళీగా ఇండ్లకు వెళ్తున్నారు. వైద్యశాలకు జలుబు, దగ్గు, గొంతు నొప్పి, తలనొప్పి, నొప్పులు, జ్వరం, గ్యాస్, ఇతర రోగాలు ఉన్నవారు, దీర్ఘకాలిక వ్యాధులు కీళ్ల వాతం, మోకాళ్ళ నొప్పులు, మానసిక, చర్మవ్యాధులు, ఆస్తమా, అలర్జీ, స్త్రీ వ్యాధులు, లైంగిక సమస్యలు, కిడ్నీలో రాళ్ల, సైనటిస్, వెన్ను, నయాటికా, ఆనెలు, మొలలు తదితర వ్యాధులు ఉన్న వారు చికిత్స కోసం వస్తుంటాఉ. వైద్యశాలలో డాక్టర్, మెయిల్ ఏఎన్ఎం, అటెండర్ ఉన్నారు. వైద్యశాలలో మందులు లేకపోవడంతో రోగులు వైద్యశాలకు వచ్చి వెనుదిరిగి వెళ్తున్నారు. ముఖ్యంగా దీర్ఘకాలిక రోగాలకు అవసరమయ్యే కీళ్ల నొప్పులు, ఊపిరితిత్తులు, చర్మవ్యాధి, మొలలు, జీర్ణకోశ వ్యాధులతో పాటు పలు రకాల వ్యాధులకు సంబంధించిన మందులు లేవు. నిత్యం రోగులు యునాని వైద్యశాలకు వస్తున్నా సిబ్బంది మందులు లేవని తెలపడంతో చేసేది లేక నిరాశతో వెనుదిరగుతున్న పరిస్థితి ఉంది. ఉన్నత అధికారులు స్పందించి యునాని వైద్యశాలకు మందులను సరఫరా చేయాలని పట్టణ, మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

బనగానపల్లె ప్రభుత్వ యునాని వైద్యశాల

మందులు లేక ఖాళీగా ఉన్న ర్యాకులు

ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాం

యునాని వైద్యశాలలో మందుల కొరత విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. రెగ్యులర్ డాక్టరు సెలవు పెట్టడంతో తాను నెల రోజుల కిందట ఇన్చార్జి డాక్టర్‌గా వచ్చాను. యునాని వైద్యశాలలో మందులు లేవని ఇండెంట్ ద్వారా ఉన్నత అధికారులకు తెలియజేశాం. వైద్యం కోసం రోగులు వస్తున్నా మందులు లేకపోవడం వల్ల వెనుదిరిగిపోతున్నారు. ఉన్నత అధికారులు త్వరలో మందులు పంపిస్తామని తెలిపారు.

- ఇన్‌ఛార్జి డాక్టర్ యూనుస్.

చంద్రబాబుది మాయాకూటమి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

వైసిపికి లబ్ధిదారులే స్టార్ క్యాంపెయినర్లని, చంద్రబాబుది మాయాకూటమని, సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి వస్తున్న ప్రజాధరణ చూసి తట్టుకోలేక దాడులు చేయిస్తున్నారని వైసీపీ నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి అన్నారు. మంగళవారం నంద్యాల మున్సిపాలిటీలోని 7వ వార్డు ఫరూక్ నగర్, 8వ వార్డు ఉప్పరి పేట తోట లైన్‌లలో కౌన్సిలర్స్ కలాం భాష, తౌహీద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ రాకేష్ రెడ్డిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో టిడిపి నాయకులు చెప్పిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. టిడిపి అభ్యర్థి ఫరూక్ ఫరూక్ నగర్ అని పేరు పెట్టడం తప్ప చేసింది శూన్యమన్నారు. శిల్ప కుటుంబం రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ఫరూక్ నగర్లో అభివృద్ధితో పాటు సొంత నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చామన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచ బ్రహ్మానందరెడ్డిలను మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు గంగిశెట్టి శ్రీధర్, పామ్ షావలి, రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, ఏపీ ఎస్సీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, ఆప్కో డైరెక్టర్ సుబ్బారాయుడు, వైసిపి నాయకులు గన్ని కరీం, సుబాన్, రజాక్ మియా, నూరు బాషా, పటాన్ ఖాజా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను ఓట్లు అడుగుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా

పేదల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం : గోకుల్ కృష్ణారెడ్డి

కానాల గ్రామంలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గోకుల కష్ణారెడ్డి.

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

పేదల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నంద్యాల ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థి గోకుల్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల మండలం కానాల గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లిహస్తం గుర్తుకు ఓటేసి తనను గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిలోకి ఎంపిటిసిల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

కొలిమిగుండ్ల మండలం గొర్విమానిపల్లిలో వైసిపి సీనియర్ నాయకుడు, ఎంపీటీసీల సంఘం ఉమ్మడి కర్నూల్ జిల్లా అధ్యక్షులు గొర్విమానిపల్లి ఎంపీటీసీ పులి ప్రకాష్ రెడ్డి, అతని సోదరుడు పులి సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో వార్డు మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు వైసిపిని వీడి బనగానపల్లె ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో మంగళవారం చేరారు. టిడిపిలో చేరిన నాయకులు మాట్లాడుతూ కాటసాని రామిరెడ్డి నమ్మక ద్రోహనికి మారుపేరని, గత ఐదు సవంత్సరాలుగా బనగానపల్లె నియోజకవర్గంలో అభివృద్ధి అనేది లేదన్నారు. కాటసాని రామిరెడ్డికి ఆయన కుటుంబం మీద ఉన్న ప్రేమ పార్టీ కార్యకర్తలపై లేదన్నారు. నియోజకవర్గ అభివృద్ధి బిసి జనార్దన్ రెడ్డితోనే సాధ్యమన్నారు. నియోజకవర్గాన్ని 2014 నుంచి 2019 వరకు రూ. 1800 కోట్లతో అభివృద్ధి చేశారని, ఈ సారి తప్పకుండా బీసీ జనార్ధన్ రెడ్డిని గెలిపించుకుంటా మని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఐవి పక్కిర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే

బుగ్గనను గెలిపించండి

- ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, యువ నాయకులు బుగ్గన అర్జున్ రెడ్డి

ప్రజాశక్తి - బేతంచెర్ల

రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి మరొకసారి ఓటు వేసి ముచ్చటగా మూడోసారి గెలిపించాలని బేతంచెర్ల ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, గిడ్డంగుల శాఖ రాష్ట్ర డైరెక్టర్ బాబు రెడ్డి, మంత్రి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డిలు ప్రజలను కోరారు. మంగళవారం బేతంచెర్ల పట్టణంలో, మండలంలోని మండ్ల వానిపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధిని చూసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వాల్మీకి శాఖ డైరెక్టర్ మురళీకృష్ణ, సర్పంచ్ యుగంధర్ రెడ్డి, గోరుమానకొండ సర్పంచ్ కోడే వెంకటేశ్వర్లు, బీసీ నాయకులు గూనీ నాగరాజు, మండల కన్వీనర్ తిరుమలేశ్వర రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రుద్రవరం నారాయణ, దస్తగిరి, కాజా హుస్సేన్, మూర్తిజావలి, మండ్లవానిపల్లె ఉపసర్పంచ్ జి శ్రీనివాసులు, నాగేష్, సామి రెడ్డి, చిన్న సామి రెడ్డి, జనార్ధన్, నాగరాజు, మురళి, రామిరెడ్డి, సీతారామపురం కన్వీనర్ నాగరాజు, గోపాల్, ఎర్రన్న, చెట్ల రాజు, మండ్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

18న నోటిఫికేషన్ విడుదల

- జిల్లా ఎన్నికల అధికారి కె.శ్రీనివాసులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : ఈ నెల 18వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడంతోపాటు అదే రోజు నుండి నామినేషన్‌ల ప్రక్రియ ప్రారంభమౌతుందని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి కె.శ్రీనివాసులు తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ఈ నెల 25వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగుతుందని వెల్లడించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ వేసేటప్పుడు తప్పక ఎన్నికల నిబంధనలు పాటించాలన్నారు. ఆర్ఒ కార్యాలయం వద్ద 100 మీటర్లు దాటి మూడు వాహనాలకే అనుమతి ఉంటుందని, రిటర్నింగ్ అధికారి ఛాంబర్‌లోకి అభ్యర్థి తోపాటు నలుగురికి మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. క్వాలిఫికేషన్, డిస్ క్వాలిఫికేషన్ అమలు చేయనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు నామినేషన్ వేసే ముందు రోజే నూతనంగా ఎన్నికలకు సంబంధించిన బ్యాంక్ ఖాతా ప్రారంభించి వాటి వివరాలు అందజేయాలన్నారు. ఎన్నికల ఖర్చుల వివరాలకు సంబంధించిన ఎక్సఫెండించర్ బుక్‌ను అభ్యర్థులకు ఇస్తామన్నారు. అప్పటి నుండి అభ్యర్థుల జమ ఖర్చుల వివరాలు రాయాలన్నారు. అఫిడవిట్ 26 ఏ ఫారం ప్రకారం కాలంను పూర్తి చేసి ఇవ్వాలని సూచించారు.

ఎన్నికల ప్రవర్తనవాళిని ఉల్లంఘించిన ఉద్యోగులపై వేటు

ఎన్నికల ప్రవర్తనవాళిని ఉల్లంఘించిన ఉద్యోగుల పైన జిల్లా ఎన్నికల అధికారి వేటు వేశారు. రెగ్యులర్ ఉద్యోగి ఒక్కరు, కాంట్రాక్టు ఉద్యోగిని సస్పెండ్ చేశారు. 40 మంది వాలంటీర్లపై సస్పెండ్ వేటు వేశారు. మరో 47 మంది ఉద్యోగులకు షోకాస్ నోటీసులు ఇచ్చారు.

జోరుగా 'బియ్యం' అక్రమ రవాణా

- అధికారుల నిర్లక్ష్యం - రాత్రి వేళల్లో గవి సిద్ధేశ్వర రైస్‌మిల్లుకు తరలింపు - వరుసగా పట్టుబడుతున్నా చర్యలు శూన్యం

ప్రజాశక్తి - హోళగుంద

హోళగుందలో సబ్సిడీ బియ్యం అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడంపై మండల ప్రజలు మండిపడుతున్నారు. రోజూ సబ్సిడీ బియ్యం కొనుగోలు చేస్తున్న వ్యాపారులు గవి సిద్ధేశ్వర రైస్ మిల్లుకు తరలిస్తున్నారు. గవి సిద్ధేశ్వర రైస్ మిల్లులో అక్రమంగా ఉన్న సబ్సిడీ బియ్యాన్ని అధికారులు పట్టుకున్నా చర్యలు మాత్రం శూన్యంగా కనిపిస్తున్నాయి.

బియ్యం అక్రమ రవాణాపై ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడంతో ఎవరేమీ చేయలేరన్న ధీమాతో యజమాని కాశీ విశ్వనాథ్ సబ్సిడీ బియ్యం వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. ఇటీవల కాలంలో గవి సిద్ధేశ్వర రైస్ మిల్లుకు మినీ ఆటోలో తరలి వచ్చిన సబ్సిడీ బియ్యాన్ని కొంతమంది విలేకరులు పట్టుకున్నారు. 'బియ్యం ఎక్కడివి. ఎక్కడికి తరలిస్తున్నార'ని ఆటో డ్రైవర్లను ప్రశ్నించారు. 'ఇవి నా రైస్ మిల్లుకే తరలి వచ్చాయి. మీకిష్టం వచ్చింది రాసుకోండి' అని యజమాని చిందులు వేసిన సంఘటనలు, ఫొటోలు వీడియోలను అధికారులకు చూపించినా ప్రతినెలా మామూళ్ల ముట్టడంతో తమకేమీ తెలియనట్లు వ్యవహరిస్తున్న తీరు ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఈ సంఘటనపై గతనెలలో తహశీల్దార్ విచారణ చేపట్టారు. సబ్సిడీ బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు విచారణలో ఇచ్చిన సమాచారాన్ని ఉన్నతాధికారులకు పంపినా ఇప్పటివరకు చర్యలు లేవు. గతంలో విజిలెన్స్ అధికారులు కూడా ఈ రైస్ మిల్లుపై దాడి చేసిన సంఘటనలు ఉన్నాయి. సోమవారం నాడు కూడా రైస్ మిల్లుకు సబ్సిడీ బియ్యం అక్రమంగా తరలి వచ్చిన విషయాన్ని కొంతమంది ప్రజా సంఘాల నాయకులు పట్టుకున్నా ఆ విషయం బయటకు పొక్కకుండా రైస్ మిల్లు యజమాని మేనేజ్ చేసుకున్నారు.

కష్టం లేని వ్యాపారం కావడంతో మారని యజమాని తీరు

సబ్సిడీ బియ్యం తరలించడం, రూ.లక్షలు సంపాదించడం పెద్ద కష్టం కాకపోవడంతో గవి సిద్ధేశ్వర రైస్ మిల్లు యజమాని ఈ వ్యాపారానికి అలవాటు పడ్డారని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. అక్రమంగా వ్యాపారులు తెచ్చిన బియ్యాన్ని సన్నబియ్యంగా మార్చి కర్ణాటకకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇక్కడ సన్న బియ్యం కొనడానికి ఎవరూ ముందుకు రారు. సబ్సిడీ బియ్యాన్ని సన్న బియ్యంగా మారుస్తారన్న ప్రచారం చుట్టుపక్కల ప్రాంతాలకు బహిరంగంగా ప్రచారం జరగడం, ఇక్కడ ఇంకా మిగతా 2, 3 రైస్ మిల్లుల్లో మంచి సోనామసూరి బియ్యాన్ని రైతులు నిల్వ ఉంచిన కొనడానికి ఎవరూ ఇష్టపడరు. సబ్సిడీ బియ్యం అక్రమ దందా జరగకముందు ఇక్కడ సోనామసూరి బియ్యానికి మంచి డిమాండ్ ఉండేది. ఇప్పుడు అది పూర్తిగా పడిపోవడంతో రైతులు కూడా సదరు రైస్‌మిల్లు యజమానిపై మండిపడుతున్నట్లు సమాచారం.

జిల్లా అధికారులైనా అడ్డుకట్ట వేస్తారా..?

హోళగుందలో స్థానికంగా జరుగుతున్న సబ్సిడీ బియ్యం అక్రమ రవాణాకు స్థానిక అధికారులు అడ్డుకట్ట వేయడంలో విఫలమవుతున్నారు. స్థానిక అధికారులు ఎన్నిసార్లు పట్టుకున్నా ప్రయోజనం లేదు. సబ్సిడీ బియ్యం అక్రమ రవాణాకు మాత్రం అడ్డుకట్ట పడలేదు. మామూళ్ల మత్తులో అధికారులు ఉండడం వల్ల ఈ సంఘటనలు పునరావృతం అవుతున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. పేదలకు సంబంధించిన సబ్సిడీ బియ్యం అక్రమ రవాణాను జిల్లా అధికారులైనా అరికట్టాలి. పేదల బియ్యం పెద్దల పాలు కాకుండా జిల్లా అధికారులు స్పందించి సబ్సిడీ బియ్యం అక్రమ రవాణా జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

గవి సిద్ధేశ్వర రైసు మిల్లుకు వెళ్తున్న వాహనం (ఫైల్)

ప్రచారం నిర్వహిస్తున్న విరుపాక్షి

సంక్షేమం, అభివృద్ధిని చూసి గెలిపిస్తారు

- వైసిపి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి

ప్రజాశక్తి- ఆలూరు

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిని చూసి గెలిపిస్తారని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.విరుపాక్షి తెలిపారు. మంగళవారం మండలంలోని ముసానహళ్లి, కాత్రికి, మనేకుర్తి, మరకట్టు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ముందుగా విరుపాక్షి, ఆలూరు నియోజకవర్గ నాయకులు వైకుంఠం మల్లికార్జున చౌదరిలు కాత్రికి గ్రామంలో వెలసిన శ్రీపాండురంగ స్వామి దేవాలయంలో, ముసానహళ్లి గ్రామంలో వెలిసిన శ్రీసోమప్పతాత స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సౌమ్యారెడ్డి, కమ్మరచేడు మల్లికార్జున రెడ్డి, చిప్పగిరి మండల అధ్యక్షులు జూటూరు మారయ్య, అసెంబ్లీ జెసిఎస్ కోఆర్డినేటర్ ఓబులేసు, నాగప్ప, ఆలూరు మండల కన్వీనర్ చిన్న ఈరన్న, మండల కో కన్వీనర్ వీరేష్, ఆలూరు ఎంపిపి రంగమ్మ, చిప్పగిరి లోకనాథ్, మొలగవల్లి రామాంజనేయులు, ముసానహళ్లి మాజీ సర్పంచి సోమశేఖర్, మరకట్టు ఎల్లప్ప, శ్రీధర్ రెడ్డి, వైస్ ఎంపిపి శ్రీరాములు పాల్గొన్నారు.

17 నుంచి లాలు సాహెబ్ ఉరుసు

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలోని నేమకల్లు గ్రామంలో ఛాలెంజ్ లాలు సాహెబ్ 33వ ఉరుసు మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఉరుసు మహోత్సవ కమిటీ సభ్యులు ఛాలెంజ్ బాబు, డాక్టర్ హుస్సేన్ తెలిపారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఈనెల 17న గంధం, 18న ఉరుసు, తెల్లవారుజామున స్వామి వారి ఊరేగింపు ఉంటుందని తెలిపారు. 19న జియారత్ నిర్వహిస్తున్నామని చెప్పారు. అనంతరం ఉదయం 8 గంటలకు భక్తులకు, ప్రజలకు అన్నదానం ఏర్పాటు చేశామన్నారు. ఉరుసు మహోత్సవంలో ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొనాలని కోరారు.

బాలనాగిరెడ్డి గెలిస్తే మరింత అభివృద్ధి

- వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

నియోజకవర్గంలో మరింత అభివృద్ధి జరగాలంటే ఎమ్మెల్యేగా వై.బాలనాగిరెడ్డిని మరోసారి గెలిపించాలని వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక రాఘవేంద్ర నగర్ కాలనీలో సర్పంచి తెల్లబండ్ల భీమయ్య నేతృత్వంలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ పాలనలో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల ఆధ్వర్యంలో కాలనీలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా వంటి అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. ప్రతి ఇంటికీ అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. మరింత అభివృద్ధి చెందాలన్నా, సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో బాలనాగిరెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, సచివాలయ కో కన్వీనర్ రాఘవేంద్ర ఆచారి, ఎంపిటిసి వెంకటేష్ శెట్టి, ముఖ్య నాయకులు జనార్ధన్ రెడ్డి, గోర్కల్ కృష్ణస్వామి, శివకుమార్ పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపించండి

- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపిద్దామని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక కోరారు. మంగళవారం పట్టణంలోని 9వ వార్డు చిన్న కమేలా నుంచి బుట్టా రేణుక, రాష్ట్ర వీరశైవ లింగాయత్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ వై.రుద్ర గౌడ్, వార్డు కౌన్సిలర్ రాజారత్నం కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికీ మేలు చేసిన ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. వ్యాపారులు, వృద్ధులు, మహిళలను ఆప్యాయంగా పలుకరిస్తూ ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దళారుల ప్రమేయం లేకుండా సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందించారని గుర్తుచేశారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు. వార్డు నాయకులు ఫక్రుద్దీన్, టికె.గౌస్, జిలాన్, రఫీ, ఖాజా, రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ ఛైర్మన్ బుట్టా శారద, పట్టణ అధికార ప్రతినిధి సునీల్ కుమార్, జిల్లా వక్ఫ్ బోర్డు ఉపాధ్యక్షులు రియాజ్ అహ్మద్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు అబ్రార్, టౌన్ బ్యాంకు మాజీ ఛైర్మన్ బిఎన్.నాగరాజ్, కౌన్సిలర్లు సుధాకర్, వాహీద్, నీలకంఠ, అమానుల్లా, ఇన్‌ఛార్జీలు ప్రతాప్ రెడ్డి, తారా రాజశేఖర్, షాబుద్దీన్, రుద్రాక్షల బజారి, నాయకులు డిష్ రఫీ, మాధవ్ స్వామి, యు.రమేష్, ఇంద్రసేనారెడ్డి, గట్టు ఖాజా, జిల్లా ప్రచార కార్యదర్శి షేక్ చాంద్ బాషా, రహంతుల్లా, ఖిబులా హుస్సేని, గురవయ్య, మహబూబ్ బాషా, రజాక్, యూసుఫ్, వడ్డే రంగన్న, రఘువీరా, ప్రభాకర్, గోకారి, బుట్టా యూత్ నాయకులు ఫయాజ్, ఉబేద్ పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న బుట్టా రేణుక

సంక్షేమ పథకాలే వైసిపిని గెలిపిస్తాయి

- గిరిజమ్మ, ప్రియాంక రెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలే వైసిపిని గెలిపిస్తాయని టిటిడి పాలకమండలి సభ్యులు సీతారామి రెడ్డి భార్య గిరిజమ్మ, ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి కుమార్తె ప్రియాంక రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని లింగాలదిన్నె, అగసలదిన్నె, దమ్ములదిన్నె, బాపురం, వీర్లదిన్నె గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గిరిజమ్మ ప్రియాంక రెడ్డితోపాటు వీణ, అనూష, కుమారి, వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి, సర్పంచులు, నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి వివరించారు. ఈ పథకాలు మళ్లీ అమలు కావాలంటే బాల నాగిరెడ్డిని ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీ గెలిపించి, జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. అబద్దాల బాబు మాటలు విని ప్రజలు మోసపోరాదని సూచించారు. బాబు పాలనలో ప్రజలకు ఏమీ చేయలేదన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే టిడిపి నాయకులకు ప్రజలు గుర్తుకొస్తారన్నారు. ఎంపిపి అమ్రేష్, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, కోఆప్షన్ సభ్యులు మాబు సాబ్, వీరభద్ర గౌడ్, వెంకన్న గౌడ్, నారాయణ, దొడ్డ బసప్ప గౌడ్, పంపయ్య, గురునాథ్ రెడ్డి, దివాకర్ రెడ్డి, అనిల్ కుమార్, అవతారం, వడ్డే రాముడు, అబ్దుల్ సమద్ పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

అవకాశం ఇస్తే.. అభివృద్ధి చేస్తాం...

- టిడిపి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలోని ప్రతి గ్రామం కూడా అభివృద్ధిలో పోటీ పడేలా చేస్తానని, అందుకు మీరందరూ ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని టిడిపి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్ కోరారు. మంగళవారం మండల క్లస్టర్, మాజీ జడ్‌పిటిసి మీనాక్షి నాయుడు, టిడిపి మండల కన్వీనర్ లాయర్ షేక్షావలీ ఆధ్వర్యంలో ఏరూరు, డేగులపాడు, గుమ్మనూరు, కాజీపురం, కొట్టాల గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. వీరభద్ర గౌడ్ రాక సందర్భంగా నాయకులందరూ పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలుకుతూ బాణసంచా పేలుస్తూ, పూలమాలలు వేస్తూ, శాలువాలతో సన్మానించారు. వీరభద్ర గౌడ్ సమక్షంలో డేగులపాడు పోతన్న ఆధ్వర్యంలో అనేక వైసిపి కుటుంబాలు, వైసిపి హాలహర్వి మండల మాజీ కన్వీనర్ భీమప్ప చౌదరి ఆధ్వర్యంలో పలు కుటుంబాలు టిడిపిలో చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తాను ఇన్‌ఛార్జీగా ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి పనులే తప్ప ఈ వైసిపి పరిపాలనలో ఎక్కడా, ఏ అభివృద్ధి పనులు జరగలేదని విమర్శించారు. దోచుకోవడం, దౌర్జన్యాలు చేయడం తప్ప ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. ప్రజలందరూ విజ్ఞతతో ఆలోచించి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకుందామని కోరారు. గ్రామాలన్నీ అభివృద్ధి పథంలో నడవాలంటే తప్పనిసరిగా టిడిపికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. టిడిపి అబ్జర్వర్ గంజి నాగరాజు, సర్పంచులు కొండా పురుషోత్తం, సుశీలమ్మ, ఎంపిటిసి రజిని, మాజీ వైస్ ఎంపిపి వెంకటేశులు, టిడిపి మాజీ కన్వీనర్లు కిష్టప్ప, భీమా టిడిపి సీనియర్ నాయకులు పాముల సన్నప్ప యాదవ్, అంపయ్య, తిమ్మయ్య, తెలుగు యువత మాజీ అధ్యక్షులు రవి యాదవ్, మిరపకాయల చంద్ర, నరసింహులు, సంగాల భాస్కర్, అంజి, భోగేష్, జనార్ధన స్వామి, నాగిరెడ్డి, పులికొండ, మీసాల బసప్ప, నాగేంద్రమ్మ, ఓబయ్య, రామాంజిని, హరినాథ్ పాల్గొన్నారు.

పథకాల గురించి వివరిస్తున్న వీరభద్ర గౌడ్

బస్టాండ్ సెంటర్ మురుగునీటిమయం

- ఇబ్బందుల్లో ప్రయాణికులు, ప్రజలు
- పట్టించుకోని సంబంధిత అధికారులు

ప్రజాశక్తి - మిడుతూరు

మిడుతూరు కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో మురుగునీరు నిలిచి దుర్వాసన వెదజల్లుతోంది. మురికి కాలువ నీరు నిలువ ఉండడంతో దోమలు వృద్ధి చెంది ప్రజలపై దాడి చేస్తున్నాయి. అతిసార వ్యాధి వచ్చే ప్రమాదం ఉందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. బస్టాండ్ సెంటర్లో ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, మోడల్ స్కూల్ పాఠశాల సిబ్బంది, కస్తూర్బా పాఠశాల సిబ్బంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల సిబ్బంది, గ్రామాలకు వెళ్లే ప్రజలు ఈ బస్టాండ్ సెంటర్ మీదుగానే వెళ్లాల్సి ఉంది. అయితే సైడ్ కాలువలు చెత్తాచెదారంతో నిండిపోవడంతో మురికి నీళ్లు వెళ్లకుండా బస్టాండ్ సెంటర్‌ను తలపిస్తున్నాయి. పంచాయతీ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడంతో ప్రజలు బస్టాండ్ సెంటర్ మీదుగా వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొంతమంది గ్రామస్తులు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా మురికి నీరు పోవడానికి శాశ్వత పరిష్కారం చేయడం లేదని పేర్కొంటున్నారు. బస్టాండ్ సెంటర్లో ప్రయాణికులు వెళ్లాలంటే మురికినీటి వాసనతో ముక్కులు మూసుకుంటూ వెళ్తున్న పరిస్థితి ఉంది. వెంటనే ప్రభుత్వాధికారులు స్పందించి మురికి నీటిని వెళ్లిపోయేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మురికి ప్రాంతంగా మారిన బస్టాండ్ సెంటర్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి జయసూర్య

బిసి, ఎస్‌సి, ఎస్‌టిలకు పెద్దపీట : టిడిపి

ప్రజాశక్తి - మిడుతూరు : బిసి, ఎస్సి ఎస్టీ మైనార్టీలకు తెలుగుదేశం ప్రభుత్వమే పెద్దపీట వేస్తుందని నందికొట్కూరు ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థి జయ సూర్య, నాయకులు మాండ్రలింగారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని దేవనూరు గ్రామంలో జరిగిన బీసీ జయహో కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, పెన్షన్లు, బీసీలకు 50 సంవత్సరాలు నిండిన వారికి 4000 రూపాయలు ఇస్తారని తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థి జయ సూర్యకి ఒక ఓటు, ఎంపీగా శబరి ఒక ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు రవి, టిడిపి నాయకులు నాగేంద్ర, రామగుడు వేణుగోపాల్, మనోహర్, హుస్సేన్ భాష, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి డిపో అభివృద్ధికి తోడ్పాటునందించాలి : మేనేజర్

ప్రజాశక్తి - డోన్ : ఆర్‌టిసి డోన్ డిపో అభివృద్ధికి తోడ్పాటు అందించాలని డిపో మేనేజర్ ఎం.శశిభూషణ్ అన్నారు. మంగళవారం డోన్ ఆర్టీసీ డిపోలో మేనేజర్ ఆధ్వర్యంలో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ నిర్వహించారు. ఆదర్శ ఉద్యోగులుగా కండక్టర్ల విభాగంలో పి.మౌలాలి, సి.నాగన్న, కె.సుదర్శన్ రావు, డ్రైవర్ల విభాగంలో ఆర్ బి.దేవేంద్రుడు, ఆర్.ఓబులేష్, ఎంఎస్.హుస్సేన్, బెస్ట్ సూపర్వైజర్ విభాగంలో ఎస్ఎం.జిలాని, భద్రతా దళ విభాగంలో ఆర్ టిసీ.కానిస్టేబుల్ కెబి.కుమార్, గ్యారేజీ సిబ్బంది విభాగంలో బి. లోకేష్, డి.భాషలు ఎంపికయ్యారు. వీరందరికీ డిపో మేనేజర్ ప్రశంసాపత్రం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో గ్యారేజీ, ట్రాఫిక్ సూపర్వైజర్లు, మెకానిక్‌లు, కండక్టర్లు, డ్రైవర్లు, ఆఫీస్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

కెబి కుమార్‌కు ప్రశంసాపత్రాన్ని అందిస్తున్న డిపో మేనేజర్

టిడిపి అభ్యర్థులు ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్ : నందికొట్కూరు పట్టణంలోని 19వ వార్డులో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. సార్వత్రిక ఎన్నికల్లో గిత్త జయసూర్యకు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, ఎల్లీశ్వర్ రెడ్త్, కిరణ్ కుమార్ రెడ్డి, మోహన్ రెడ్డి, జయన్న, అచ్చెన్న, శివప్రసాద్, వార్డు ఇంచార్జ్‌లు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

గడివేముల : మండలంలోని బిలకల గూడూర్ గ్రామంలో టిడిపి నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరి, పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని, మోసపోవద్దని కోరారు. గౌరు చరితా రెడ్డి మాట్లాడుతూ ఇక్కడున్న ఎమ్మెల్యే ప్రతి పనికి కమీషన్ తీసుకుంటాడని, ఇక అభివృద్ధి అతనికి ఏమి పట్టదన్నారు. ఎన్నికలలో ఎంపీగా బైరెడ్డి శబరికి, ఎమ్మెల్యేగా తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. టిడిపి మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి. మాజీ ఎంపీపీ వంగాలా శ్రీనివాస్ రెడ్డి. పంట రామచంద్రారెడ్డి.. బిడుదురి సీతారాం రెడ్డి. ఎస్ఎ రఫిక్. ఎస్ ఏ ఖలిద్. జయంత్ రెడ్డి. ఎస్ ఏ ఫరూక్. సుదర్శన్ రెడ్డి. దుర్వేసి కష్ణ యాదవ్. జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ. బిజెపి నాయకురాలు షబానా. బత్తుల సుభద్రమ్మ. వడ్డు లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి పాణ్యం అభ్యర్థి గౌరు చరిత

నీటి కోసం వెళ్లి కృష్ణానదిలో ఆవు మృతి

ప్రజాశక్తి - కొత్తపల్లి

మండలంలోని బలపాలతిప్ప గ్రామానికి చెందిన తెలుగు గంగమ్మ ఆవు మంగళవారం దాహం తీర్చుకునేందుకు సమీపంలో ఉన్న కృష్ణా నదిలోకి వెళ్ళి బురదలో చిక్కుకుని బయటికి రాలేక మృతి చెందింది. ఆవులమంద దాహం తీర్చుకునేందుకు కృష్ణా నది వరకు వెళ్లాయి. ముందుగా ఆవు ఇరుకపోవడంతో మిగతా ఆవులు భయపడి బయటికి పరుగులు తీశాయి. గమనించిన యజమాని వచ్చేలోపు ఆవు మృతి చెందింది. ఆవు యజమానికి ప్రభుత్వం ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

టిడిపి హయాంలోనే సిద్దాపురం లిఫ్ట్ ఇరిగేషన్ : మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు మండలంలోని సిద్దాపురం లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేసి ఈ ప్రాంతపు రైతులకు సాగునీరు అందించిన చరిత్ర తెలుగుదేశం పార్టీదేనని శ్రీశైల మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని సిద్దేపల్లి గ్రామంలో వైసిపికి చెందిన శ్రీనివాస్ రెడ్డి, సుంకన్న ఆధ్వర్యంలో దాదాపు 70 కుటుంబాలు టిడిపిలో చేరారు. వీరందరికీ బుడ్డా రాజశేఖర్ రెడ్డి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు సిద్దేపల్లి గ్రామంలో రైతులు రెండు పంటలు పండిస్తున్నారంటే సిద్దాపురం చెరువుకు వెలుగోడు రిజర్వాయర్ నుండి లిఫ్ట్ ద్వారా చెరువును నింపిసాగునీరు అందించిన ఘనత టిడిపిదేనన్నారు. రైతులు ఈ విషయాన్ని గమనంలో ఉంచుకొని రాబోవు ఎన్నికల్లో టిడిపిని గెలిపించుకోవాలని కోరారు. అంతకు ముందు ఆత్మకూర్ పట్టణంలోని10వ వార్డులో డాక్టర్ రషీద్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ముస్లిం మైనార్టీలు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. అలాగే రాముడు, తిరుమలేష్ గౌడ్ ఆధ్వర్యంలో 30 కుటుంబాలు చేరాయి. కార్యక్రమంలో టిడిపి నాయకులు శివప్రసాద్ రెడ్డి, అబ్దుల్లాపురం బాషా, జెట్టి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దేపల్లిలో బుడ్డా సమక్షంలో టిడిపిలో చేరిన వైసిపి నాయకులు

మహారాజ శ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు(జూనియర్ డివిజన్) :: నంద్యాల
O.S. NO.234/2020

బొంత లక్ష్మి నరసింహులు ... వాది

వర్సెస్

బాధినేని వెంకట సుబ్బయ్య
తండ్రి బి. మల్లయ్య, H.No.28/1611B,
R.S. రోడ్డు, నంద్యాల టౌన్ &జిల్లా. ... ప్రతివాది

ప్రతివాది కి దావా సమన్లు

పై దావా నందు వాది ప్రతివాది పై దావా దాఖలు చేసి ఉండి దావా మొత్తం డబ్బులు రాగోరి ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా పోస్టు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపించినను మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకోనందున కోర్టు వారి ఉత్తర్వుల మేరకు తేదీ: 26-4-2024 న ఉదయం. 10.30 గంటలకు మీరు గానీ మీ తరపు వకీలు గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. మీరు హాజరుకాని పక్షంలో మీ పరోక్షంగా తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేదీ. 26-4-2024

ఇట్లు
అన్నమయ్య గారి బాలసుబ్బయ్య
వాది పరం అడ్వకేట్,
నంద్యాల

అభివృద్ధి చేసిన వారినే గెలిపించండి : మంత్రి బుగ్గన

మాట్లాడుతున్న మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి

ప్రజాశక్తి -ప్యాపిలి

ప్రజల జీవితాల్లో వెలుగులు నింపి, అభివృద్ధి చేసిన నాయకుడినే ప్రజలు గెలిపించాలని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి కోరారు. మంగళవారం ప్యాపిలి పట్టణంలోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్‌లో మంత్రి బుగ్గన అధ్యక్షతన వైసిపి నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందారెడ్డి, మంత్రి తనయుడు అర్జున్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో వైసిపి ప్రభుత్వం న్యాయం చేసిందా లేదా..? గత ప్రభుత్వాలతో ప్రజలు బేరీజు వేసి చూసుకోవాలన్నారు. కుల, మత, ప్రాంత, పార్టీ, వర్గాలకు అతీతంగా ఆలోచించి వ ఓటేయలన్నారు. డోన్‌లో టీడీపీ అభ్యర్థికి అభివృద్ధి అంటే తెలియకుండా అభివృద్ధి చేస్తామని హామీలిస్తున్నారని విమర్శించారు. ప్యాపిలి మండలంలో గ్రామ గ్రామానికి ఇంటింటికి త్వరలోనే తాగునీరిస్తామన్నారు. చిట్టచివరి గ్రామాలకు కూడా రహదారులు నిర్మించామన్నారు. కేఈ, కోట్ల కుటుంబాలు కలవడమే విపక్షాల దృష్టిలో అభివద్ధా అంటూ ప్రశ్నించారు. ఆపరేషన్ దుర్యోధన సినిమాలో లాగా డోన్‌ను కర్నూలు జిల్లాలో కలుపుతామనడం అవగాహన రాహిత్యామన్నారు. 2009లో కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి ఎంపీగా ఉన్నప్పుడే నంద్యాల పార్లమెంట్‌లో డోన్ కలిపిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కేంద్ర రైల్వే సహాయ మంత్రిగా కోచ్ ఫ్యాక్టరీ కూడా పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. కార్యక్రమంలో మీట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీరాములు, జడ్పీటీసీ శ్రీరామారెడ్డి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ పుల్లారెడ్డి, వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ మెట్టు వెంకటేశ్వర రెడ్డి,మాజీ జెడ్పిటిసి దిలీప్ చక్రవర్తి, పోదొడ్డి కృష్ణమూర్తి, బోరా మల్లికార్జున రెడ్డి, స్థానిక సర్పంచ్ లక్ష్మి దేవి, భువనేశ్వర్రెడ్డి, బోరెడ్డి రాము, రామచంద్ర రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నిజమోద్దీన్,శ్రీని వాసులు, బోరెడ్డి రఘు, సుంకయ్య, పర్వతం శీను, ఇమాముద్దీన్, షాషా, జింకల అంజి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపికిలోకి పలువురు నాయకులు చేరిక

ఆత్మకూరు : ఆత్మకూరు మండలం కరివేన గ్రామానికి చెందిన ఎస్సీలు దాదాపు 70 కుటుంబాలు ఎంపీపీ నల్ల కాలువ తిరుపాలమ్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి సమక్షంలో వైసిపిలో మంగళవారం చేరారు. అలాగే ఆత్మకూర్ పట్టణంలోని నాయి బ్రాహ్మణులు దాదాపు 100 కుటుంబాలు చేరాయి. వీరికి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే 100 కుటుంబాలకు చెందిన రజకులు శిల్పా కార్తీక్ రెడ్డి సమక్షంలో రజక సంఘం నాయకులు బంగారు శివ, కేశవ, వెంకటేశ్వర్లు తదితరుల ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరందరికీ శిల్పా కార్తీక్ రెడ్డి వైసీపీ కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండలంలోని కురుకుంద గ్రామానికి చెందిన యువకులు టిడిపిని వీడి వైసిపిలో చేరారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన డోన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S.No. 221/2023

బేపారి లాలుబాష
S/o. బేపారి అబ్బాస్‌మియ్య
వ్యవసాయకూలి,
R/o. గూటుపల్లె గ్రామము,
బేతంచెర్ల మండలం,
నంద్యాల జిల్లా. ....వాది

-V/s-

బేపారి అబ్దుల్ బాష
S/o. బేపారి నడిపి ఇద్రూస్
పాలిష్ కట్టర్ కమ్ వ్యాపారము
R/o. గూటుపల్లె గ్రామము,
బేతంచెర్ల మండలం,
నంద్యాల జిల్లా. ....ప్రతివాది

దావా సమన్లు

పై నెంబరు దావాలోని వాది ప్రతివాది అయిన మీపై ప్రాంసరీ నోటు బాకీ రాబట్టుటకుగాను దావా దాఖలు చేసివున్నారు. సదరు దావా 02-05-2024వ తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరు కావల్సినదిగా ఉత్తర్వులు ఇచ్చివున్నారు. కనుక మీరు గానీ మీ తరపు వకీలు గారు గానీ హాజరై పై కోర్టు నందు ఆక్షేపణలు తెలియజేసుకొనవచ్చును. లేనిచో సదరు దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది : 02-05-2024

కె.నారాయణ
ఎం.కుమారి
వాదిపరం న్యాయవాదులు
డోన్, నంద్యాల జిల్లా.
సెల్ : 9441332133

మహారాజ శ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు(జూనియర్ డివిజన్) :: నంద్యాల
O.S.NO. 553/2020

V. వెంకటేశ్వరరెడ్డి ......వాది

వర్సెస్

అంకుమండ్ బాషా
తండ్రి. రహీమ్ బాషా,దూదేకుల, బిజినెస్,
మంచాలకట్టగ్రామం, గడివేముల,మండలం
నంద్యాల జిల్లా. ... ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

పై దావా నందు వాది ప్రతివాది పై దావా దాఖలు చేసి ఉండి దావా మొత్తం డబ్బులు రాగోరి ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా పోస్టు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపించినను మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకోనందున కోర్టు వారి ఉత్తర్వుల మేరకు తేదీ: 23-4-2024న ఉదయం. 10.30 గంటలకు మీరు గానీ మీ తరపు వకీలు గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. మీరు హాజరుకాని పక్షంలోని పరోక్షంగా తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేదీ. 23-4-2024

ఇట్లు
K. చంద్రమౌళి
వాది పరం అడ్వకేట్,
నంద్యాల

వేసవిని దృష్టిలో ఉంచుకొని

నీటిని పొదుపుగా వాడుకోవాలి

- ఆర్‌డబ్ల్యుఎస్ అసిస్టెంట్ ఇంజినీర్ రామ్‌నీలా

ప్రజాశక్తి - హోళగుంద

వేసవిని దృష్టిలో పెట్టుకుని మండల ప్రజలు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని ఆర్‌డబ్ల్యుఎస్ అసిస్టెంట్ ఇంజినీర్ రామ్‌నీలా కోరారు. మంగళవారం కడ్లేమాగి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తుంగభద్ర డ్యామ్‌లో నీటి నిల్వ లేకపోవడం వల్ల ఎల్‌ఎల్‌సి కాలువకు నీటిని నిలుపుదల చేశారని తెలిపారు. వర్షాకాలం వచ్చి మంచి వర్షాలు కురిసి తుంగభద్ర డ్యామ్‌కు నీరు చేరితే తప్ప ఎల్‌ఎల్‌సికి విడుదల చేయరని చెప్పారు. ఇంకా ఏప్రిల్, మే, జూన్ నెల వరకు మండల ప్రజలకు తాగునీటిని సర్దుబాటు చేయాల్సిన బాధ్యత ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులపై ఉందన్నారు. పంపింగ్ కూడా ఉదయం 5 నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే జరుగుతోందని తెలిపారు. మండల ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు. ప్రస్తుతం ఎస్ఎస్ ట్యాంకులో ఉన్న నీటి నిల్వను బట్టి అందిస్తామని తెలిపారు. ఎండ తీవ్రత అధికంగా ఉండడం వల్ల కొంతవరకు నీరు కూడా ఆవిరి రూపంలో తగ్గుతోందని చెప్పారు. మూడు నెలలు మండల ప్రజలకు ఎలాంటి నీటి కొరత రాకుండా ఇప్పటి నుంచే ముందు జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇళ్ల దగ్గర నీటిని విడుదల చేసినప్పుడు ఎంత మేరకు అవసరమైతే అంత మాత్రమే వాడుకొని నీటిని వృథా చేయవద్దని తెలిపారు. ఆన్ అండ్ ఆఫ్ లేకుండా ఎక్కడైనా నీరు వృథాగా పారితే ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు, మేజర్ పంచాయతీ సిబ్బందికి సమాచారం అందించాలని కోరారు.

ఎస్ఎస్ ట్యాంకును పరిశీలిస్తున్న రామ్‌నీలా

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

- వైసిపి రాష్ట్ర యువ నాయకులు ప్రదీప్‌రెడ్డి

ప్రజాశక్తి - పెద్దకడబూరు

వైసిపి మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డికి మరోసారి అవకాశం ఇస్తే గంగులపాడులో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని వైసిపి రాష్ట్ర యువజన నాయకులు వై.ప్రదీప్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని ముచ్చుగేరి, గంగులపాడు గ్రామాల్లో బాలనాగిరెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మరో అవకాశం ఇస్తే గ్రామాల్లో సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు. వైసిపి అందజేసిన సంక్షేమ పథకాలను చూసి వై.బాలనాగిరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపిపి రఘురామ్, రవిచంద్ర రెడ్డి, గజేంద్ర రెడ్డి, ముక్కరన్న, అర్లప్ప, పెద్దకడబూరు సర్పంచి రామాంజనేయులు, ముచ్చుగేరి హనుమంతు, సురేష్, నాగప్ప, గంగులపాడు రమేష్ పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న ప్రదీప్‌రెడ్డి

21న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

- 18 నుంచి 20 వరకు అవగాహన

- ప్రిన్సిపల్ షాహినా పర్వీన్

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్లలోని ఎపి మోడల్ (ఆదర్శ) పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతిలో ప్రవేశానికి ఈనెల 21న ఉదయం 10 నుంచి 12 గంటల వరకు మోడల్ స్కూల్ వద్ద పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ షాహినా పర్వీన్ తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఆన్‌లైన్ వెబ్ సైట్ ద్వారా హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. దీనికి సంబంధించిన అవగాహన కార్యక్రమం ఈనెల 18 నుంచి 20 వరకు పాఠశాల వద్ద తమ ఉపాధ్యాయులతో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నా మన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తాగు, సాగు నీటితో పాటు

పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం

- జెబిపి అభ్యర్థి షేక్ షా వలీ

ప్రజాశక్తి- ఆలూరు

నియోజకవర్గంలో తాగు, సాగునీటి కోసం వేదవతి, నగరడోన రిజర్వాయర్లు నిర్మించడంతో పాటు ఉపాధి కల్పించేందుకు పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని జై భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రొఫెసర్ షేక్ షా వలీ తెలిపారు. మంగళవారం ఆలూరు, చిప్పగిరి మండల కేంద్రాల్లో పర్యటించారు. ప్రజలతో మమేకమై సార్వత్రిక ఎన్నికలలో తమకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సేవకునిగా పనిచేస్తూ విద్యార్థులకు డిగ్రీ, ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలను హాలహర్వి, దేవనకొండ మండలలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. నియోజకవర్గ, రాష్ట్ర భవిష్యత్తు కోసం జెడి.లక్ష్మీనారాయణ స్థాపించిన జై భారత్ పార్టీ గుర్తు టార్చి లైట్‌పై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఆలూరులో ప్రచారం చేస్తున్న షేక్ షా వలీ

ఎన్‌డిఎ అభ్యర్థిపై టిడిపి శ్రేణుల అలక

- రెబల్‌గా పోటీకి సిద్ధం..?

- టిడిపి జిల్లా కార్యదర్శి బుద్ధారెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర ప్రచార ప్రతినిధి వాల్మీకి తిమ్మప్ప

ప్రజాశక్తి - ఆదోని

బిజెపి, టిడిపి, జనసేన బలపరిచిన ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి డాక్టర్ పార్థసారథి వ్యవహార శైలి పట్ల టిడిపి నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆదోని నియోజకవర్గంలో అధికార పార్టీ ఆగడాలను ఎదుర్కొని, టిడిపి అభివృద్ధి కోసం ఎంతో శ్రమించిన తమను విస్మరించడం ఏమిటని టిడిపి జిల్లా కార్యదర్శి బుద్ధారెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర ప్రచార ప్రతినిధి వాల్మీకి తిమ్మప్ప ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం వారు మాట్లాడారు. ప్రచారం ప్రారంభించినప్పటికీ తమకు సమాచారం ఇవ్వకుండా వెళుతున్నారన్నారు. సమాచారన్నీ అంత గోప్యంగా ఉంచడమేమిటని నిలదీశారు. పార్టీ కేడర్‌ను నిర్లక్ష్యం చేస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. దీనివల్ల పార్టీ కోసం కష్టపడ్డ చాలామంది అసంతృప్తితో ఉన్నారన్నారు. టిడిపికి క్షేత్రస్థాయిలో బలమైన కేడర్ ఉందన్న నిజాన్ని పార్థసారథి గ్రహించాలన్నారు. టిడిపి అధిష్టానం పిలుపుమేరకు అన్ని కార్యక్రమాలు ఇన్‌ఛార్జీ, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు నాయకత్వంలో విజయవంతం చేశామని తెలిపారు. అసంతృప్తితో ఉన్న వారితో చర్చలు జరిపి సమస్య చేయి దాటిపోకుండా డాక్టర్ పార్థసారథి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవసరమైతే టిడిపి తరఫున రెబల్‌గా పోటీకి సిద్ధమని స్పష్టం చేశారు.

పదవుల కేటాయింపులో అసంతృప్తి

టిడిపి పదవుల కేటాయింపుల్లో తమకు అన్యాయం జరిగిందని, కొత్తగా చేరిన వారినే అందలమెక్కించారని టిడిపి సీనియర్ నాయకులు తిమ్మప్ప, బుద్ధారెడ్డి, ఆరేకల్ రామకృష్ణ, గోనబావి గోపాల్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆదోనిలో కొత్తగా చేరిన ఇద్దరు నాయకులను రాష్ట్ర కార్యదర్శులుగా నియమిస్తూ టిడిపి అధిష్టానం ప్రకటించిందన్నారు. ఎన్నో ఏళ్లుగా పార్టీలో కొనసాగుతున్న తమను విస్మరించడం తగదని, పునరాలోచన చేయాలని కోరారు.

మాట్లాడుతున్న బుద్ధారెడ్డి, తిమ్మప్ప

రాజీనామా పత్రాలు అందజేస్తున్న వాలంటీర్లు

50 మంది వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి - మంత్రాలయం

రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోసారి గెలిపించాలని మండలంలో 50 వాలంటీర్లు రాజీనామా చేశారు. మంగళవారం స్థానిక ఎంపిడిఒ మునెప్పకు రాజీనామా పత్రాలు అందజేశారు. మండలంలోని మంత్రాలయంలో 10 మంది, చిలకలడోనలో 18 మంది, వగరూరులో 22 మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామాలు అందజేసినట్లు వారు పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందించిన పథకాలను వివరించారు. బాలనాగిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

పట్టుబడిన మద్యం బాక్సులను చూపుతున్న సెబ్ సిఐ

కర్ణాటక మద్యం పట్టివేత

ప్రజాశక్తి-ఆదోని రూరల్

కౌతాళం మండలం బంటుకుంట గ్రామం వద్ద మంగళవారం కర్ణాటక మద్యం పట్టుకున్నట్లు సెబ్ సిఐ విన్నీలత తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఒక ద్విచక్ర వాహనంలో 13 మద్యం బాక్సులను 90 ఎంఎల్ టెట్రా ప్యాకెట్లు, 1,248 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లు, ఒక ద్విచక్ర వాహనం సీజ్ చేశామన్నారు. రాజశేఖర్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేశామన్నారు. సెబ్ ఎస్ఐ ఇస్మాయిల్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉరుకుంద ఎంపిటిసి

వైసిపికి చెందిన వారు కాదు : ఎంపిపి

ప్రజాశక్తి - కౌతాళం

టిడిపిలో చేరిన ఉరుకుంద ఎంపిటిసి లక్ష్మి వైసిపికి చెందిన వారు కాదని, ఆమె స్వతంత్ర అభ్యర్థిగా గెలిచారని ఎంపిపి అమ్రేష్, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, కో ఆప్షన్ సభ్యులు మాబు సాబ్, వైసిపి ఉరుకుంద నాయకులు దోసల అయ్యప్ప పేర్కొన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సోషల్ మీడియాలో, కొన్ని పత్రికల్లో వైసిపికి చెందిన వారని పేర్కొనడం తగదన్నారు. వైసిపి నాయకులు వెంకన్న గౌడ్, తిక్కయ్య, మర్రి గౌడ్, అబ్దుల్ సమద్, నాగభూషణం పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

కర్నూలు కలెక్టర్ డాక్టర్ జి.సృజన

సమావేశంలో మాట్లాడుతున్న కర్నూలు కలెక్టర్ డాక్టర్ జి.సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ఃలోని జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో సాధారణ ఎన్నికల-2024 నిర్వహణ అపై అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో జిల్లా కలెక్టర్ డా జి.సృజన సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు పూర్తి చేయాలని వెబ్ కాస్టింగ్ నోడల్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు తేదీలపై ఎన్నికల కమిషన్ నుండి షెడ్యూల్ వస్తుందన్నారు. వచ్చిన వెంటనే ఆ సమాచారాన్ని సంబంధిత రిటర్నింగ్ అధికారులకు అందచేయాలన్నారు..పోలింగ్ కేంద్రంలో వెబ్ క్యాస్టింగ్ ఎక్కడ ఏర్పాటు చేస్తే మొత్తం కనిపిస్తుందనే లొకేషన్‌ను సెక్టోరియల్ అధికారులు ఐడెంటిఫై చేసి పెట్టుకోవాలన్నారు. ఈ మార్కింగ్ పనులు వారం రోజులలోపు పూర్తి చేయాలన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసే సమయంలో సెక్టోరియల్ అధికారులు అక్కడే ఉండి మార్క్ చేసిన లొకేషన్ లోనే ఏర్పాటు చేయించే విధంగా చూసుకోవాలన్నారు. వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసిన తర్వాత సంబంధిత లైవ్ ఫీడ్ జిల్లాలోని కమాండ్ కంట్రోల్ రూమ్, కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేయనున్న ఎల్ఇడి స్క్రీన్లతో పాటు సంబంధిత నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు కూడా లైవ్ ఫీడ్ వెళ్ళాలని వెబ్ కాస్టింగ్ నోడల్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.. అదే విధంగా సంబంధిత నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌లో కూడా ఒక వ్యక్తిని ఉంచి లైవ్ ఫీడ్ వస్తుందో లేదో ముందు రోజే చూసుకోవాలన్నారు. స్టాటిక్ సర్విలియన్స్ టీంలు 18 వ తేది నుండి యాక్టివ్ కానున్నాయని, రిటర్నింగ్ అధికారులు గుర్తించిన స్టాటిక్ సర్వేలియన్స్ టీం లు ఉండే పాయింట్లను ఇస్తారన్నారు. అక్కడ 18 వ తేది నుండి సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ రోజున, పోలింగ్ ముందు రోజున పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేయనున్న స్నాక్స్, అల్పాహారం, భోజనాల మెనూ ఫైనలైజ్ చేశామన్నారను. విద్యాశాఖ నుండి 243 మంది ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులఏర్పాట్లను పర్యవేక్షణకు నియమించామన్నారు. వారికి ఒక్కొక్కరికి 4 పోలింగ్ లోకేషన్లను కేటాయించామన్నారు. ఆ వివరాలను రిటర్నింగ్ అధికారులకు కూడా పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఇఒను ఆదేశించారు.. సమావేశంలో పాణ్యం రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, కర్నూలు రిటర్నింగ్ అధికారి, కర్నూలు నగర పాలక సంస్థ మునిసిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఒ మధుసూదన్ రావు, సిపిఒ హిమ ప్రభాకర్ రాజు, కోడుమూరు రిటర్నింగ్ అధికారి, కర్నూలు ఆర్‌డిఒశేషి రెడ్డి, పత్తికొండ రిటర్నింగ్ అధికారి, ఆర్‌డిఒ రామలక్ష్మి, ఎమ్మిగనూరు రిటర్నింగ్ అధికారి చిరంజీవి, మంత్రాలయం రిటర్నింగ్ అధికారి మురళి, ఆలూరు రిటర్నింగ్ అధికారి రాము నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్, డిటిసి శ్రీధర్, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పాణ్యం రిటర్నింగ్ అధికారి నారపురెడ్డి మౌర్య

18 నుండి నామినేషన్ల స్వీకరణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

సాధారణ ఎన్నికలు 2024 పాణ్యం నియోజకవర్గానికి సంబంధించిన నామినేషన్లను కర్నూలు జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో స్వీకరిస్తామని పాణ్యం నియోజకవర్గ ఆర్వో, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పేర్కొన్నారు. మంగళవారం రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ . నామినేషన్ దాఖలు చేయడానికి వచ్చే వారు అభ్యర్థితో పాటు నలుగురికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. నామినేషన్లు వేయడానికి వచ్చే అభ్యర్థులు వారి వాహనాలను 100 మీటర్ల దూరంలో ఉంచుకోవాలన్నారు. నామినేషన్ వేయడానికి ర్యాలీలో వచ్చేటువంటి అభ్యర్థులు మూడు వాహనాలను మాత్రమే వినియోగించుకోవాలన్నారు. నామినేషన్ వేసే ప్రక్రియలో ఏమైనా అనుమానాలు ఉంటే నా దృష్టికి తెచ్చినట్లయితే వాటిని పరిష్కరిస్తామన్నారు. సమావేశంలో వైసిపి ప్రతినిధి సురేష్, టిడిపి ప్రతినిధి చత్రపతి రెడ్డి, బిఎస్‌పి ప్రతినిది, పాణ్యం నియోజకవర్గం ఎఇఆర్ఒలు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, ఇరిగేషన్ ఎస్ఇ రెడ్డి శేఖర్ రెడ్డి, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ నాగేశ్వరరావు, విద్యుత్ శాఖ ఎస్ఇ ఉమాపతి పాల్గొన్నారు.

ఐదేళ్లలో వైసిపి చేసిందేమిలేదు: టిడిపి

మాట్లాడుతున్న ఎన్ఎండి ఫరూఖ్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఐదేళ్ల వైసిపి పాలనలో జగన్ రెడ్డి ప్రజలకు చెప్పుకోవడానికి ఒక మంచి పని చేయలేదని అనుభవరాహిత్యం, అవినీతి, అక్రమాలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మాజీ మంత్రి, నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్, నంద్యాల అబ్జర్వర్ పోతురాజు రవికుమార్ అన్నారు. మంగళవారం నంద్యాల టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్ఎండి ఫరూక్ మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో ఒక పరిశ్రమ తేలేదని, ఒక ప్రాజెక్టు పూర్తి చేయలేదన్నారు. రాష్ట్ర పురోగతిని సైతం బలి చేశారన్నారు. అరాచకత్వంతో ఆంధ్రప్రదేశ్‌ను అగాధంలోకి నెట్టేశారని, ఇప్పుడు జగన్ రెడ్డి చేపట్టిన ఎన్నికల ప్రచారంలో తీవ్ర ప్రజా వ్యతిరేకత వ్యక్తం అవ్వడంతో కొత్త డ్రామాకు తెరలేపారన్నారు. నాడు గొడ్డలి వేటు, కోడి కత్తి, ఇప్పుడు గులకరాయి దాడి డ్రామాకు జగన్ తెరలేపారన్నారు. రాత్రి 7 గంటల నుంచి కరెంటు తీసేయడం, 8:10 గంటలకు దాడి ఘటన అంటూ ప్రచారం, రాత్రి 11 గంటలకు కుటుంబ సమేతంగా ఆసుపత్రికి వెళ్లడం ఇదంతా సానుభూతి నాటకాలు కాదా అని ప్రశ్నించారు. ఘటన జరిగిన నాలుగవ నిమిషానికి క్యాట్ బాల్ ఉపయోగించారని సాక్షి బులుగు మీడియాకు, జగన్ సోషల్ మీడియాకు ఎలా తెలుసని ప్రశ్నించారు. డ్రామా జరిగినప్పుడు చుట్టూ ఉన్న వైసీపీ కార్యకర్తలు, పోలీసులు నిందితుడిని ఎందుకు పట్టుకోలేకపోయారని, చేయించుకున్న కుట్ర కాబట్టి పట్టుకోలేదన్నారు.

ఓటర్ అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఎన్నికల మిషన్ ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం, స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రజలను ఓటు హక్కు వినియోగం పట్ల జాగతపరుస్తూ ఈ ర్యాలీ పోలింగ్ స్టేషన్ నెంబర్ 167 నుండి 175 పరిధి లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలోసోషల్ డెవలప్‌మెంట్ స్పెషలిస్ట్ డాక్టర్ పెంచలయ్య , ఎలక్షన్ డిటి.ధనుంజయ , సంబంధిత బిఎల్ఒలు, సిఒ, ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సాయి పూజిత సీడ్స్ నంద్యాల

కొన్ని అనివార్య కారణాల వలన నంద్యాల లోని ఆర్‌టిసీ బస్టాండ్ వద్ద ఉన్న శ్రీ సాయి పూజిత సీడ్స్ ను తీసివేయడం జరిగింది. ఇప్పటినుండి ఈ ఫర్మ్ పైన, ఎలాంటి వ్యాపార లావాదేవీలు జరుపబడవని తెలియజేస్తున్నాము.

ఇట్లు
మేనేజ్మెంట్
గుండ్ల శ్రీనివాసులు,
శ్రీ సాయి పూజిత సీడ్స్ ,నంద్యాల.

21న ఆదర్శ పాఠశాలల ప్రవేశపరీక్ష

ప్రజాశక్తి-మద్దికేర : ఆరో తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈనెల 21న ఆదర్శ పాఠశాలల ప్రవేశ పరీక్షకు హాజరు కావాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సవిత తెలిపారు. మండల కేంద్రమైన మద్దికేరలో మంగళవారం ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈనెల 21 ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు నుండి 12 గంటల వరకు మద్దికేర ఆదర్శ పాఠశాలలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు apms apcs ss.in website ద్వారా హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకొని పరీక్షకు హాజరు కావాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు గమనించి తగిన సమయంలో పిల్లలను పరీక్షకు హాజరయ్యేందకు సహకరించాలన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సవిత

19న కంగాటి శ్రీదేవి నామినేషన్

ప్రజాశక్తి-పత్తికొండ : ఈనెల 19న వైసిపి పత్తికొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా కంగాటి శ్రీదేవి నామినేషన్ వేయనున్నారు. పత్తికొండలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి గుత్తి సర్కిల్ వరకు నాయకులతో కలిసి ర్యాలీగా వచ్చి, ఆర్‌డిఒ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేయున్నారు.

వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 36వ వార్డులో వాలంటీర్లు మంగళవారం రాజీనామా చేసి పత్రాలను మున్సిపల్ కమిషనర్‌కు అందజేశారు. అనంతరం వాలంటీర్లు మీడియాతో మాట్లాడుతూ వైసిపి అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి విజయం కోసం తాము కృషి చేస్తామన్నారు.

బండి ఆత్మకూరు : బండి ఆత్మకూరు మండలంలో 52 మంది వాలంటీర్లు రాజీనామా చేశారు. సింగవరం, జి.లింగాపురం, జేసీ పాలెం, ఈర్నపాడు, కడమల కాలువ, బండి ఆత్మకూర్, కాకునూరు, పరమటూరు గ్రామాల వాలంటీర్లు రాజీనామా పత్రాలను ఎంపిడిఒ కార్యాలయంలో అధికారులకు అందజేశారు. **మహానంది :** మహానంది మండలంలోని పలు గ్రామాల్లో 63 మంది వాలంటీర్లు రాజీనామా చేసినట్లు ఎంపిడిఒ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గాజులపల్లె 1-14, గాజులపల్లె 2-10, గోపవరం-1, బొల్లవరం -13, బుక్కాపురం-07, అబ్బీపురం-10, తమ్మడపల్లె-8 మంది వాలంటీర్లు రాజీనామా చేసి పత్రాలను అందజేశారన్నారు. **బేతంచెర్ల :** మండలం పరిధిలోని సీతారామపురం, కొలుములపల్లి, ముద్దవరం గ్రామాలకు చెందిన 16 మంది వాలంటీర్లు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీవో రవి ప్రసాద్ అందజేశారు.

నంద్యాలలో రాజీనామా పత్రాలను చూపుతున్న వాలంటీర్లు

ప్రజాశక్తి విలేకర్లు కావలెను
తెలుగు దినపత్రిక

రాజకీయ అవగాహన, సామాజిక స్పృహ కలిగి ఇంటర్ ఉత్తీర్ణత సాధించిన వారికి ప్రాధాన్యత.

విలేకర్లు కావాల్సిన కేంద్రాలు :
(1) గోస్పాడు (2) దొర్నిపాడు (3) శిరివెళ్ళ
(4) ఉయ్యాలవాడు (5) కోవెలకుంట్ల (6) ఓర్వకల్లు
(7) జూపాడుబంగ్లా (8) నంద్యాల క్రైమ్ (9) శ్రీశైలం
(10) కర్నూలు స్పోర్ట్స్ (11) గూడూరు.

విద్యార్హత : డిగ్రీ

ఇంటర్వ్యూ తేది : 19-04-2024
ఉదయం :- 10 : 30 గంటలకు

సంప్రదించవలసిన చిరునామ : ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయం
రేడియోస్టేషన్ బ్యాక్ సైడ్, ఉల్చాల రోడ్డు, కర్నూలు - 518003
వివరాలకు సంప్రదించండి : 9490099293, 9882229996